VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం * * Regd No. H. 203

విశాలాంధ్ర

702235

సంపుటి 15, సంచిక 344 | విజయవాడ 19—3—1966 శనివారం | [6 పేజీలు 10పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

మెట్రో ఎంటర్ టైన్ మెంట్సు
విజయనగరం — ప్రకాశం పార్కునకు ఎదురుగా
'డ్యాన్సు అండ్ స్కిల్ గేమ్సు'
రోజూ రెండు ఆటలు
డ్యాన్సరు : కస్తూరి, అంజమ్మ చిన్నరాణి, శారద. రేఖ.
మ్యూజిక్ : శ్రీ శేఖర్ అండ్ పార్టీ.
రేట్లు : రు. 2.00, 1 00, 0.50.
ప్రేక్షకులు కోరిన పాటలు పాడించబడతవు.

ప్రభుత్వోద్యోగుల్ని, కార్మికుల్ని బెదిరించే ప్రభుత్వ ధోరణి

రాష్ట్ర శాసనసభలో కార్మికశాఖ పద్దుపై చర్చ ముగిస్తూ శ్రీ పిల్లలమర్రి ఖండన

పారిశ్రామిక సంబంధాలు విషమించడానికి ప్రభుత్వ విఫలతే కారణమని స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 18

తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం మార్గాంతరంలేక యీనెల 28 వ తేదీన సమ్మెకు సన్నాహాలు చేసుకుంటున్న యస్. జీ. ఓలనూ, ఉపాధ్యాయులనూ, ప్రభుత్వ పరిశ్రమల కార్మికులనూ బెదిరించబూను కోవడం, వారిని విద్రోహులుగా చిత్రించ బూనుకోవడం దారుణం. కార్మిక వ్యవహారాల్లో సర్వత్రా ప్రభుత్వం అసమర్థతే గోచరిస్తూవుంది. అని ఈ రోజు శాసన సభలో కార్మిక శాఖ పద్దుపై చర్చ ముగించుతూ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విమర్శించారు.

కార్మిక మంత్రిత్వశాఖ గత త్రైవార్షిక సంక్షేమ నివేదికను, అసలు జరుపలేదు. మధ్యతరగతి ప్రజల్లో నిరుద్యోగం ప్రబలిపోతూ వుంది. కాని, ఆ సమస్యనే కార్మికమంత్రి ప్రస్తావించకపోవటం శోచనీయం అని ప్రతిపక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు శాసనసభలో కార్మిక పద్దుపై చర్చను ముగిస్తూ నిశితంగా విమర్శించారు.

ఈనెల 28 వ తేదీన ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పరిశ్రమల్లోని కార్మికులు జరుపనున్న సమ్మెను ప్రస్తావిస్తూ వారిని తిరుగుబాటుదారులుగా చిత్రించి ప్రభుత్వం బెదరించుచూ వుంది చేస్తోంది. కమ్యూనిస్టుల్ని హెచ్చరించేందుకే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని రు 6 కోట్లు అడుగుతున్నదని, వేచివుండమని ముఖ్యమంత్రి ఇప్పుడు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంతకుముందే రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ఎందుకు డబ్బు అడగలేదు? తీరా సమ్మె నోటీసు ఇచ్చిందాత్వాత ఈ విజ్ఞప్తులు ఎందుకు చేస్తున్నది? ఈ విషయంలో ప్రభుత్వం తన అసమర్థతను నిరూపించుకొన్నది అని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

పెట్టుబడి దారులు చెప్పినట్టు మంత్రులు వినవలసిందేకాని, మంత్రులు చెప్పినట్టు పెట్టుబడిదారులు వినేలా లేరు.

కార్మికశాఖలో మంత్రిగారికన్నా శ్రీ హరిశ్చంద్రప్రసాద్‌గారికే ఎక్కువ పలుకుబడివున్నట్లు కన్పిస్తున్నది. కార్మిక చట్టాలను శ్రీ హరిశ్చంద్రప్రసాద్ అమలు జరుప నిరాకరిస్తే కార్మిక మంత్రి ఏమీచేయక వూరుకున్నారు.

28 వ తేదీన సమ్మె చేస్తే, శిక్షణా వర్గాలు అసలు జరుపుతామని ప్రభుత్వం బెదరిస్తున్నది. కార్మిక చట్టాలను ఉల్లంఘించి, కార్మికులను దోచుకొంటున్న పెట్టుబడిదారులపై ఎందుకు తగు చర్యలు గైకొనరు.

కార్మిక మంత్రిత్వశాఖ కార్మికుల సంక్షేమానికిగాక పెట్టుబడిదారులకు అధికలాభాలు సమకూర్చేందుకు కృషి సల్పుతున్నట్లు బోధపడుతున్నది.

ముడిసరుకుల కొరత, విద్యుచ్ఛక్తి కోత మొదలైన కారణాలతో చేలాది నిరుద్యోగులను సృష్టిస్తున్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం సరైన పథకాన్ని చేపట్టలేదు. ఉన్నత స్థాయిలో కొన్ని ఉద్యోగాలు ఏర్పాటు చేసినప్పటికీ క్రింది సంస్థల్లో ఉద్యోగాలను ఏర్పరచటం లేదు. ఉద్యోగ వసతి చూపించేందుకు సక్రమమైన ప్లానింగ్ లేకపోవటంవల్ల నిరుద్యోగం తొలగటంలేదు. అని అయన అన్నారు.

ఆర్.టి.సి. నిర్వహణలో కొన్ని లోపాలున్నమాట నిజమే. అయితే అవాపాలను అధిగమించటం ఏమంత కష్టంకాదు. మంత్రి పదవులు ఊడిపోయిన వారికి పునరావాసం కల్పించాలని, కార్పొరేషన్ నిర్వహణ వప్పజెప్పరుండా వుంటే, సిబ్బందు మంచి లాభాలే వస్తాయి.

బస్సులను జాతీయం చేయటంవల్ల పెద్ద అనర్థకాలు సంభవించినట్లు కొందరు చేస్తున్న ఆరోపణలను ఆయన నిరాకరించారు.

ఉయ్యూరు - తేలప్రోలు బస్సు రూట్లను జాతీయం చేయాలని ఆయన డిమాండు చేశారు

టూరిజంను ప్రోత్సహించే పేరుతో ఆర్. టి. సి. కొన్ని చిన్నకార్లను వేసింది. ఇందుకోసం కొంతమంది అధికారులను కూడా నియమించి డబ్బు దండుగ చేస్తున్నది. 'టూరిజం' అనేది కేవలం విలాసప్రాయమైంది. దీనికోసం అధికారుల సంఖ్యను పెంచటం అనవసరం అన్నారు.

ఆర్. టి. సి. కార్మికుల పని పరిస్థితులను మెరుగు పరచేందుకు ప్రభుత్వం తగు చర్యలు గైకొనలేదని అన్నారు.

విజయవాడలో ఆర్. టి. సి. ఉద్యోగులకు కాంటీన్‌ను ఏర్పాటుచేశారని కాంగ్రెస్ నాయకులు శ్రీ టి. ఎ. యస్. బలపతిరావు

(మిగతా 5 వ పేజీలో)

సైనిక నిర్బంధంలో సుబాంద్రియో

సింగపూర్, మార్చి 18

ఇండోనీషియా విదేశాంగమంత్రి డాక్టరు సుబాంద్రియో. మూడవ ఉపప్రధాని డాక్టరు చారుల్ సాలేహ్, మరొక పదముగ్గురు మంత్రులను సైనికదళాలు "రక్షణ నిర్బంధం"లోకి తీసుకొన్నట్లు సర్వసేనాని సుహార్తో జకార్తారేడియోలో ప్రకటించారు. అధ్యక్షులు సొకార్నో తరపున తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో ప్రకటించారు.

సింగపూర్, జకార్తాలమధ్య వార్తా సంబంధాలు నిలిచిపోయి వున్నవి.

గట్టి సైనిక బందోబస్తుతో జనరల్ సుహార్తో దేశరాజకీయ అధికారాన్ని యావత్తూ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది. జకార్తా పౌర విమానాశ్రయం, కేబుల్ కార్యాలయం మూతపడివున్నవి.

ఒక ముఖ్యమైన ప్రభుత్వ ప్రకటన వెలువడాల్సివున్నందువల్ల దేశంలోని మిగతా రేడియో కేంద్రాలన్నీ ఈ రోజంతా ఆ వార్తా ప్రసారంకోసం సిద్ధంగావుండాలనికోరుతూ జకార్తా రేడియో కేంద్రం హెచ్చరించింది.

ప్రధానితో శ్రీభూపేష్‌గుప్తా భేటీ

న్యూఢిల్లీ, మార్చి 17

పశ్చిమ బెంగాల్‌లో మామూలు పరిస్థితులు నెలకొల్పుటకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించుటకుగాను రాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్షాల నాయకులు రేపు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. సేన్‌ను కలుసుకనేందుకు అంగీకరించటం పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ హర్షాన్ని ప్రకటించారు.

కలకత్తానుండి నేటి సాయంత్రం ఇక్కడకు తిరిగి వచ్చిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీని కలుసుకొని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రజల కోర్కెలను, ప్రతిపక్షాల డిమాండ్లను ఆమెకు తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పరిస్థితిని మెరుగు పర్చటానికి అందరూ శాయశక్తులా కృషి చేయగలరని, రాష్ట్రం నే దెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మార్గాలను కనుగొనగలరని, ఆమె తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

జైళ్ళలో నిర్బంధింపబడిన రాష్ట్ర శాసన సభ్యులందరినీ వెంటనే విడుదల చేయాలని, అవసరమగు ఆహారపదార్థాలను, సరఫరా చేయాలని, రాష్ట్రంలో మామూలు పరిస్థితులు నెలకొల్పేందుకు ఇవి దోహదం చేయగలవని శ్రీ భూపేష్ గుప్తా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి చెప్పారు.

యూరపు దేశాలతో ద్విపక్ష వర్తక ఒడంబడిక

న్యూఢిల్లీ, మార్చి 18

యూరపు ఆర్థిక కూటమిలోని సభ్య దేశాలతో భారతదేశంద్విపక్ష వర్తక ఒడంబడికలు చేసుకొనడానికి ఆ కూటమి తన విధానాల ద్వారా యిబ్బందులను కలిగిస్తున్నదని, ముఖ్యంగా వ్యవసాయ వస్తువుల విషయంలో ఈ యిబ్బందులు ఎదురౌతున్నాయని ప్రశ్నకు జవాబుగా వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయి షా నేడు లోక్‌సభలో పెట్టిన్నారు.

ఆ కూటమి తన సహాయకర విధానాన్ని నిరూపించుకొనడానికి బదులుగా, దాని వైఖరి అభివృద్ధి నిరోధకంగా మారిందని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లాలో ఎన్. జి. ఓ. ల సన్నాహాలు

గుంటూరు, మార్చి, 17

గుంటూరు జిల్లా ప్రభుత్వోద్యోగుల మరియు యితర సంస్థల ప్రతినిధులు యీ రోజు యన్. జి. ఓ హోంలో శ్రీ వి. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమై మార్చి 28 'పని నిలుపుదల' కార్యక్రమాన్ని నడపడంకోసం 5 గురితో ఒక కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి సర్వాధికారాలు యిచ్చారు.

ప్రభుత్వానికి అసమ్మతి తెలిపే సంతకాల కార్యక్రమాన్ని ఆయా సంస్థల ప్రతినిధులు చురుకుగా కొనసాగించడానికి నిర్ణయించుకొన్నారు.

రోడ్డు రవాణా పరిశ్రమకు వేజ్ బోర్డు

పరిశీలనలో వుందని శ్రీ జగజీవనరాం వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

రోడ్డు రవాణా పరిశ్రమకు వేతన నిర్ణాయక సంస్థాన్ని యేర్పాటుచేసే విషయం పరిశీలనలో వున్నదని కార్మిక మంత్రి శ్రీ జగజీవనరాం నేడు రాజ్యసభలో వెల్లడించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావుగారి హైద్రాబాద్‌రాక

త్రైపాక్షిక స్థాయీసంఘాలు కొద్ది రాష్ట్రాలలోనే ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 18

అత్యవసరమైన కార్మిక సమస్యలను పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాలు, మైసూరు, పుదుచ్చేరిలలో త్రైపాక్షిక స్థాయీ సంఘాలు యేర్పాటుచేయబడ్డాయని కార్మిక మంత్రి శ్రీ జగజీవనరాం నేడు రాజ్యసభలో చెప్పారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో వీటి యేర్పాటుకు చర్యలు తీసుకోబడ్డాయని, గుజరాతు దీని అవసరాన్ని గుర్తించలేదని, మద్రాసు, మహారాష్ట్రాలలో పారిశ్రామిక పుత్పత్తి సంబంధాల కమిటీ, అత్యవసర పుత్పత్తి కమిటీ కార్మిక, యాజమాన్య సమస్యలను బాధ్యత చూస్తున్నదని, యితర రాష్ట్రాలనుంచి యింకా యీ ప్రతిపాదనకు సమాధానంరాలేదని ఆయన తెలిపారు.

మార్చి 28 పోరాటానికి సర్వత్ర సన్నాహాలు

మార్చి 22 న నిరసన ప్రదర్శనలు

బెదరింపులవల్ల ప్రయోజనం శూన్యం

ప్రభుత్వ ప్రకటనకు శ్రీ ఎ. శ్రీరాములు సమాధానం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 18

ఉద్యోగుల న్యాయమైన కోర్కెల్ని ఆమోదించకుండా, కల్లబొల్లి కబుర్లవల్ల ప్రయోజనం శూన్యమని రాష్ట్ర ఉద్యోగుల సమిష్టి కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటన గావించారు.

ఆయన ప్రకటనలో యింకా యిలా వుంది.

"పని బహిష్కరణ దినం" - మార్చి 28 న నేడీ పనోళలే వుంది. ఆహార ధాన్యాల సప్లయి పథకం గురించి ఒక అస్తవ్యస్త ప్రకటన. పనిమానివేస్తే దుష్పరిణామాలు ఎదుర్కోవలసి వుంటుందనే ఉద్యోగులపై బెదరింపు మినహా పరిస్థితిని దక్కపర్చడానికి ప్రభుత్వం చేసిన యత్నం శూన్యం.

ఈదశలో ధాన్యం సప్లయిపథకం ఎంత ఎనికి మారినదో వివరించాం. అనేక విషయాన్ని పక్కదోవ పట్టించడానికి చేసిన ప్రతిపాదనతప్ప అది మరొకటికాదు. కాలం తరిన బెదరింపులు, జడిపింపులవల్ల సమస్యలు పరిష్కారం కావని మేము ప్రభుత్వాన్ని హెచ్చరించాం. అటువంటి విధానంవల్ల సమస్య మరింత జటిలమవుతుందని తెలిపాం.

28 వ తేదీన 'పనిబంద్' చేయడానికి ఉద్యోగులు కృతనిశ్చయులై ఉన్నారు. ఉద్యోగుల కోర్కెలను అమోదించకపోయిన పక్షంలో ఈ నిరయానికి తిరుగు లేదు. బెదిరింపులవల్ల సమస్యను పరిష్కరించగలమని ప్రభుత్వం భావించితే అది శుద్ధ తెలివితక్కువ.

ప్రభుత్వ ఉద్యోగులకు, పబ్లిక్ రంగంలోని పరిశ్రమలలో (ఆర్.టి.సి. వగైరా)ని చేసే ఉద్యోగులకు మధ్య డి.ఏ. విషయంలో వివక్షత ప్రదర్శించడానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలను సాగనీయటం జరగదు.

జరిగిన నిర్ణయం ప్రకారం, ప్రభుత్వం మనుక ఉద్యోగుల కోర్కెలను ఆమోదించకపోతే, 28 వ తేదీన 5 లక్షమంది ఉద్యోగులు ప్రభుత్వశాఖల పనివాటు పని బంద్ చేయక తప్పదు.

ఇందుకు ప్రాతిపదికగా 22 వ తేదీన అన్ని స్థాయిల్లో ప్రదర్శనలు జరిపి, ఉద్యోగులు తమ కృతనిశ్చయాన్ని ముఖ్యమంత్రికి టెలిగ్రాముల ద్వారా తెల్పారాలు.

యీనెల 28 న జరుగు ఒక రోజు పని నిలుపుదల కార్యక్రమం జయప్రదం చేయటను గురించి యీ సమావేశం చర్చించింది. వివిధ సంఘాల తరపున శ్రీయుతులు కొన్నలంగడ్డ రామలింగయ్య, టి. వెంకటేశ్వరరావు, యస్. కృష్ణ, యం. చంద్రమౌళీశ్వరరావు, పూలంపాటి భాస్కరరావు టి. సింహాచలం, చైతన్య వగైరాలు మాట్లాడారు.

మార్చి 22 న నిరసన ప్రదర్శనను, మార్చి 28 న పని నిలుపుదల కార్యక్రమం పూర్తి వివరాలు నిర్ణయించి నిర్వహించుటకుగాను యీ దిగువ 9 మందితో సమన్వయ కమిటీని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

(1) శ్రీయుతులు యం. చంద్రమౌళీశ్వరరావు. కన్వీనరు. (ప్రభుత్వోద్యోగులసంఘం) (2) టి. వెంకటేశ్వరరావు ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్, (3) వి. ధర్మారావు సిటీ టీచర్సు గిల్డు. (4) తుపాకుల. సింహాచలం, మున్సిపల్ వర్కర్సుయూనియన్, (5) సి. నాగేశ్వరరావు. (పి. డబ్ల్యు. డి. వర్కర్సు కోఆర్డినేటింగ్ కమిటీ సభ్యులు), (6) కె. ఆంజనేయులు మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, (7) కె. జె. గుప్త మునిసిపల్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్, (8) పి. వీరాస్వామి 4 వ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, (1) కె. గోపాలకృష్ణమూర్తి హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్.

మార్చి 22 న సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వోద్యోగుల సంఘకార్యాలయం నుండి

(మిగతా 5 వ పేజీలో)

ఆర్. టి. సి. యూనియన్ పిలుపు

22వ తేదీనఅన్ని కేంద్రాలలో ప్రదర్శనలు, ధర్నాలేగింపులు జరపవలసిందిగా ఆర్ టి. సి. ఉద్యోగుల యూనియన్ కార్యవర్గి వర్గం పిలుపునిచ్చింది.

అన్ని స్థాయిల్లో 28 వ తేదీన 'పనిబంద్', ఉద్యమాన్ని మిగతా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమన్వయం చేయవలసిందిగా కోరింది.

విజయవాడలో ఐక్య ఉద్యమం

విజయవాడ, మార్చి 17

విజయవాడ పట్టణంలోని 24 కార్మిక, ఉద్యోగ సంఘాల సమావేశం నేటి సాయంత్రం 7 గంటలకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ అధ్యక్షతను పశ్చిమ కృష్ణా జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జరిగింది. కడుపుభత్యంవగైరా కోర్కెలసాధనకు రాష్ట్ర వ్యాపితంగా

భాషాప్రయుక్త ప్రాతిపదికపై పంజాబీసుబా నిర్మాణం

శ్రీ హిరేన్ ముఖర్జీచే లోక్‌సభకు సమర్పించబడిన పార్లమెంటరీ ఉపసంఘం నివేదికలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 18

భాషా ప్రయుక్త ప్రాతిపదికపై పంజాబ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించాలని, హిమాచల ప్రదేశ్ ఇరుగు పొరుగున గల, పంజాబ్ హిందీ మాట్లాడే కొండల ప్రాంతాన్ని హిమాచల ప్రదేశ్‌లో విలీనం చేయాలని పంజాబీసుబాపై ఏర్పాటు చేయబడిన పార్లమెంటరీ కమిటీ తన నివేదికలో సిఫార్సు చేసింది.

పార్లమెంటరీ కమిటీ నివేదికను కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ హిరేన్‌ముఖర్జీ నేడు లోక్‌సభలో సమర్పించారు.

పంజాబ్‌లో మిగిలిన హిందీప్రాంతాన్నంతటినీ కలిపి ఒకే యూనిట్‌గా హరియానా రాష్ట్రం ఏర్పాటుచేయాలని ఈ కమిటీ సిఫార్సుచేసింది.

కమిటీ నివేదిక నేడు ఉభయ సభలను సమర్పించబడింది.

పంజాబ్‌ను పునర్వ్యవస్థీకరించాలన్న సిఫార్సును వ్యతిరేకిస్తూ జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ భిన్నాభిప్రాయాన్ని నివేదికకు జోడించారు.

పంజాబీ భాషాప్రాంతంలో చేర్చబడవలసినవంటూ గురుదాస్‌పూర్, అమృత్‌సర్, భటిండా, జలంధర్, హోషియార్‌పూర్, లూధియానా, కపుర్తలా, పాటియాలా జిల్లాలను

(మిగతా 5 వ పేజీలో)



ప్రస్తుత పంజాబ్ రాష్ట్రం

ఏ. పి. టి. యు. సి నాయకునిపై హత్యాప్రయత్నం

శ్రీ సత్యనారాయణరెడ్డి యింటిపై గూండాల దాడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు, మార్చి 17

నిన్నటిరాత్రి 12 గంటల ప్రాంతంలో ఒక డజనుమంది రౌడీలు జవహరు నగరు, దిక్కడపల్లిలోని అం. ప్ర. ట్రేడ్. యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డిగారి యింటిమీదపడి ఆయనను కొట్టడానికి ప్రయత్నించారు. చుట్టుప్రక్కల ప్రజలందరు పోగు పడేసరికి రౌడీలు చాలమంది పారిపోయారు. కాని డి. మల్లేశ్, శంకర్, పాండు అనే వారు పట్టుబడ్డారు. వీరు ముగ్గురూ కూడా శ్రీ సత్యనారాయణరెడ్డిని పంపడానికే తాము వచ్చినట్లు అంటూ, ప్రతిజ్ఞలు చేస్తూనే వున్నారు.

తరువాత ఆ రౌడీలు పోలీసులను వశం చేయబడ్డారు. ఈ రౌడీలూ, మిత్రులూ ఒక టాక్సీలోనూ, వైకిళ్ళ మీద తనను చంపే ప్రయత్నంలో వచ్చారనీ, తన ప్రాణానికి అపాయం తలపెట్టబడిందనీ, తక్షణ చర్యతీసుకోవలసిందనీ కోరుతూ శ్రీ సత్యనారాయణరెడ్డి పోలీసు అసిస్టెంట్ కమిషనరు (సుల్తాన్ బజారు) కు దరఖాస్తు పెట్టారు.

షోలాపూర్ బంద్

గిరి కాంగార్ యూనియన్ నాయకత్వాన ప్రదర్శనపై పోలీసు లాఠీచార్జీ

షోలాపూర్, మార్చి 18

జౌళి కార్మికుల దోపిడి, వేతనాల బకాయిల చెల్లింపు, కడుపు భత్యంలో కోతరద్దు మొదలైన 9 అంశాలపై ఈ రోజు జరిగిన షోలాపూర్ బంద్ సందర్భంగా పోలీసులు ఒకచోట కార్మిక ప్రదర్శనంమీద బాష్పవాయువు ప్రయోగం, లాఠీచార్జీ జరిపారు.

షోలాపూర్ గిర్నీకాంగార్ యూనియన్ (లాల్‌బావుటా) పిలుపుపై యీ బంద్ జరిగింది. జౌళిమిల్లులు మూతపడ్డవి. నగరంలో దుకాణాలయజమానులు మూతపడ్డవి.

సమ్మెకు దిగిన రెండు మిల్లుల కార్మికులు పనిచేస్తున్న పరో జౌళి మిల్లులోకి దూరబడి, అక్కడి పని వారిని బయటకు తెచ్చేటందుకు తలపడిన సందర్భంలో యిరు పక్షాలకు ఘర్షణ జరగ్గా, తాడు దోక్యం కల్పించుకొని, లాఠీచార్జీ జరపవలసి వచ్చిందని పోలీసు అధికార వర్గాలు చెబుతున్నవి.

ఉదయంపూటే యీ పురుషంతం జరిగింది. మధ్యాహ్నం మాత్రం నగరం అంతా ప్రశాంతంగా వుంది.

నగరంలో నగంమేరకు మాత్రమే దుకాణాలు మూత జరిగినట్లు ప్రభుత్వవర్గాల అంచనా.

యూనియన్ నాయకత్వాన కార్మికులు పెద్ద వూరేగింపుగా వెళ్ళి జిల్లాకలెక్టర్‌కు తమ కోర్కెలు తెలియజేసే మెమొరాండం సమర్పించారు.

విశాలాంధ్ర
ఉగాది ప్రత్యేక సంచిక
తెలుగుజాతి పర్వదినమైన ఉగాది పండుగ సందర్భంగా
'విశాలాంధ్ర' ప్రత్యేక సంచిక
మార్చి 28 వ తేదీన వెలువడుతుంది.
తెలుగువారు జీవితాన్ని చిత్రించే వ్యాసాలతోను, కథలతోను,
"విశాలాంధ్ర" ఉగాది సంచిక సర్వాంగ సుందరంగా వెలువడుతున్నది
ఈ సదవకాశాన్ని వ్యాపార ప్రకటనకర్తలు, యథోచితంగా
వినియోగించుకొని యథాప్రకారం మాతో
సహకరించగలరని ఆశిస్తున్నాం.
పాఠకులు, ఏజెంట్లు వెంటనే తమకాపీలు రిజర్వుచేయించుకోగోర్తాం.
— మేనేజరు 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర

కార్మికవర్గంలో నవచైతన్యం

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకపడిన ప్రాంతం. హైద్రాబాద్, విశాఖపట్నం, కొత్తగూడెం వంటి ప్రాంతాలు తప్ప పెద్ద పారిశ్రామిక కేంద్రాలులేవు. గుంటూరు వంటి పొగాకు పరిశ్రమ కేంద్రాలలో కార్మికుల కేంద్రీకరణ పెద్ద సంఖ్యలో ఉన్నా వారు సంవత్సరం అంతా పనిచేసే కార్మికులు కారు.

కాగా, రాష్ట్రంలో ప్రతిచోటా విశాఖనుండి, ఆదోనివరకు, నిజామాబాద్ నుండి నెల్లూరు వరకు, ఏవో చిన్న చిన్న పరిశ్రమలు నూలు మిల్లులు, సిమెంటు ఫ్యాక్టరీలు, బీడీ పరిశ్రమ, మొదలైనవి ఉన్నాయి.

ఇటీవలి కాలంలో దాదాపు ఆంధ్రలోని ప్రతి నగరంలోని కార్మికవర్గం, ప్రెస్ కార్మికులు, బీడీ కార్మికులు మొదలుకొని నౌకా నిర్మాణ కార్మికుల వరకు తమ హక్కులకై ఆందోళన, సమ్మెలు సాగిస్తున్నారు. అతి నికృష్ట జీవిత పరిస్థితులలో జీవిస్తున్న కార్మిక వర్గం తమ న్యాయమైన హక్కుల సాధనకై నవ చైతన్యంతో ముందుకు సాగుతున్నారనేందుకు ఇదొక తార్కాణం.

రేషనింగ్ ప్రాంతం వెలుపల ఉన్నారనే పేరుతో విశాఖలో కొన్ని కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదు. సమ్మె చేసిగాని వారా కార్డులు పొందలేకపోయారు.

ఇంత చిన్న సమస్యకు కూడా సమ్మె అవసరమైంది అంటే ప్రభుత్వ యంత్రాగం ఎట్టినిద్రావస్థలో ఉన్నదో బోధపడుతుంది. ఈ నిద్రావస్థ నుండి, నిరంతర కాలహరణం నుండి మేలుకొల్పటానికి, పెట్టుబడిదార్ల ప్రయోజనాలపట్ల ప్రభుత్వం ప్రదర్శించే పక్షపాతాన్ని ఓడించటానికి – కార్మిక వర్గానికి సమ్మెతప్ప మార్గాంతరం లేదు.

నిజామాబాద్ జిల్లాలో 20 వేల మంది బీడీ కార్మికులు తమకు కనీస వేతనాల చట్టం కావాలని 10 రోజులకు పైగా సమ్మె చేస్తున్నారు. ఆ యూనియన్ అధ్యక్షులు నిరాహార దీక్ష ప్రారంభించారు. ఇంతజరిగినతర్వాత, శాసనసభలో కార్మికమంత్రి ప్రకటన చేస్తూ 1960 మే నాటికి వేతనాలబోర్డు నియమిస్తామన్నారు.

వేతనాల బోర్డు నియమించటం ఒక పంతు, ఆ బోర్డు సూచించిన కనీస వేతనాలను యజమానులు అమలు జరిపేటట్లు చూడడం మరొక పంతు.

వేతనాలబోర్డు నియామకానికై ఒక పరిశ్రమలో సమ్మె అవసరంకాగా వేతనాలబోర్డు సిఫార్సులను అమలు జరపడానికై మరికొన్ని పరిశ్రమలలో సమ్మె అవసరమౌతున్నది. జౌళికార్మికునకు వేతనాలబోర్డు సూచించిన కనీస వేతనాలను, బోనస్‌నుఇవ్వ నిరాకరించి, గుంతకల్లు నూలుమిల్లు యజమానులు ఫ్యాక్టరీని మూసివేసి కార్మికులను నిరుద్యోగం పాల్జేశారు. ప్రభుత్వం ఇంతవరకూ ఈ సమస్యను పరిష్కరించలేక పోయింది.

ప్రయివేటు పెట్టుబడిదారులచే చట్టాలను అమలు జరిపించే ముందు ప్రభుత్వం, తన పరిశ్రమలలోని కార్మికులపట్ల ఆదర్శ యజమానిగా ప్రవర్తించాలి. అలా చేయలేని ప్రభుత్వం ప్రైవేటు యజమానులపై ఎలా వత్తిడి చేయగలదు?

ఆర్. టి. సి: ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థ. దాని ఆర్. టి. సి. కార్మికులకు ప్రభుత్వం బోనస్ తదితర సౌకర్యాలను కలిగించలేదు. ఈ కోర్కెల సాధనకై ఆర్. టి. సి. కార్మికుల ఈనెల 28 న సమ్మె చేయనున్నారు.

ఒక్క ఆర్. టి. సి. మాత్రమే కాదు, విద్యుచ్ఛక్తి, పి. డబ్ల్యు డి. తదితర ప్రభుత్వ శాఖల, సంస్థలలో పనిచేసే, 55 వేలమంది కార్మికులు పైలం ఇవే కోర్కెలపై మార్చి 28 న సమ్మెకుగాను నోటీసులు ఇచ్చారు.

రాష్ట్రవ్యాపితంగా ఎన్. జి.వోలు ఉపాధ్యాయులు, తదితర ఉద్యోగులు మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో పాటు, తమకు కూడా కరువుభత్యం ఇవ్వాలనే కోర్కెను సాధించుకునేందుకై మార్చి 28 న పని నిలుపుదల ఉద్యమం జరపనున్నారు.

ఇదీ రాష్ట్రంలోని నేటి పరిస్థితి.

కాగా, ప్రదేశ్ శాసనసభలో కార్మిక శాఖాపద్దును ప్రవేశపెట్టిన మంత్రి గురుమూర్తి ప్రసంగంలో ఈ తీవ్ర పరిస్థితుల గుర్తింపు ఏమాత్రమూ కనపడదు.

ఆర్. టి. సి కార్పొరేషన్ నిర్వహణలో ఏటా 10 లక్షలు లాభం వస్తున్నది. నిజానికి, ఈ శాఖలో అడుగడుగునా, అధికార బృందంలో జీర్ణించిపోయిన అవినీతిని నిర్మూలించినట్లయితే, ఈలాభం మరింత పెరగగలదు. కాని ప్రభుత్వం ఆపని చేయటంలేదు. కొత్త మార్గాలకు ఆర్. టి. సి. ని విస్తరింప చేయాలన్నా, ఆర్. టి. సి కార్మికులకు బోనస్, తదితర సౌకర్యాలివ్వాలన్నా, డబ్బు లేదని సాకుచూపుతున్నది. కనీసం బస్సులనైనా సక్రమమైన కండిషన్‌లో ఉంచుతున్నారా అంటే అదీలేదు. కండిషన్‌లో లేని బస్సులను నడిపి, ప్రయాణీకులను ప్రమాదాలకు గురిచేయ నిరాకరించి, విజయవాడ డిపోలో ఒకపూట ఆర్. టి. సి సిబ్బంది సమ్మెచేస్తే కాని, ఈ చిన్న సమస్య తాత్కాలికంగా నైనా పరిష్కారంకాలేదు. ఇటీవల రాష్ట్రవ్యాపితంగా తమ హక్కుల సాధనకై ఆర్. టి. సి కార్మిక నాయకులు మూడు రోజులపాటు నిరాహారదీక్షసాగించారు. ఆ సందర్భంలో బందరు డిపోలోని అధికారుల పెత్తందారీ జులుం ఫలితంగా కార్మికు లందరూ ఒక్కుమ్మడి సమ్మె చేయవలసిన పరిస్థితి ఏర్పడ్డది.

ఇంత ఆధ్వాన్నంగా ఆర్. టి. సి. పరిస్థితులున్నాయని, ప్రతిపక్ష సభ్యులు మాత్రమేగాక, కాంగ్రెసుపార్టీ సభ్యులు సైతం శాసనసభలో తీవ్రంగా విమర్శించారు. కాని ప్రభుత్వానికి చీమకుట్టి నట్టైనా లేదు.

కార్మికుల న్యాయ బద్ధమైన హక్కులను అంగీకరించకపోగా, కార్మిక సంఘాలలో అనైక్యతను సృష్టించి, ఏ.పి.టి.యు,సి. నాయకులపై దౌర్జన్య చర్యలను జరుపుతున్న ఐ. ఎన్. టి. యు. సి. ముఠాకు, ప్రభుత్వం పరోక్ష ప్రోత్సహాన్నిస్తున్నది.

హైద్రాబాద్‌లోని ప్రాగా యంత్ర కర్మాగార కార్మికులు తమ నాయకత్వాన్ని తిరస్కరిస్తున్నారనే కోపంతో అక్కడ ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు వారాల తరబడి దౌర్జన్య చర్యలు జరుపుతున్నారు. ఏ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి ఇంటిపై దాడిజరిపి హత్యాప్రయత్నానికి ఒడిగట్టారు.

సింగరేణి బొగ్గు గనులలో, కొత్తగూడెంనుండి ఇతర గనులకు మార్పిడి చేయబడిన కార్మికులను అక్కడ పనిలోకి ప్రవేశింపనీయకుండా ఐ. యన్. టి. యు. సి కి చెందిన రౌడీలు నిరంతరం దౌర్జన్య చర్యలు సాగిస్తున్నారు. స్థానిక పోలీసులు ఈ దౌర్జన్యకాండను అణచివేయక పోగా పట్టీపట్టనట్లు ఊరుకుంటున్నారు. ఎ.పి.టి.యు సి. కార్యకర్తలనుబెదిరించటం,కార్మిక సంఘ జెండా ఐన ఎర్రజెండాను భవనాలపై ఎగురవేయరాదని బెదిరించటం మొదలైన గూండాగిరీ, ఆ మారుమూల గనిప్రాంతాలలో నిరంతరంగా కొనసాగు తున్నది. ఈ దౌర్జన్యాలను ప్రభుత్వం ఆపుచేయకపోతే తాము సమ్మె చేయవలసి వస్తుందని కొత్తగూడెం కార్మిక సంఘం నోటీసు ఇచ్చింది.

ఇదీ రాష్ట్రంలో కార్మికశాఖ వ్యవహరిస్తున్నతీరు.

ఆదర్శ యజమానిగా ప్రవర్తించక, ప్రైవేటు యజమానులచే కార్మిక చట్టాలను అమలు జరిపించక, తమ పార్టీకిచెందిన ఐ. యన్. టి. యు. సి నాయకుల గూండా చర్యలను నిరోధించక–ఇక ప్రభుత్వ కార్మికశాఖ ఏమి చేస్తున్నట్లు?

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో, యజమానుల లాభాలను కాపాడే కార్యనిర్వాహకవర్గమే ప్రభుత్వం అని ఏనాడో మార్క్సు అన్నాడు. ఆమాటను నేటి ప్రదేశ్ ప్రభుత్వం ఆచరణలో రుజువుచేస్తుంది.

ప. బెంగాల్‌లో పోలీసు బలగం

పెంచటం అవసరమని

శ్రీ పి. సి. సేన్ ప్రకటన

కలకత్తా, మార్చి 17

రాష్ట్రంలో పలుప్రాంతాలలో ఇటీవల జరిగిన సంఘటనలదృష్ట్యా పోలీసు బలగాన్ని పెంచటం అవసరమని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు రాష్ట్ర శాసనసభలో రాబోవు సంవత్సరానికి 15 కోట్ల 97 లక్షల రూపాయల పోలీసు వ్యయ పద్దును ప్రతిపాదిస్తూ అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసు బలగంలో 68 వేల మంది వరకు వున్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

కరువు ప్రాంతంలో భూమి శిస్తు నిర్బంధ వసూలు

ఘనాపూర్ వ్యవహారంపై కాల్ ఎటెన్షన్ తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 17

కాటకానికి గురైనప్పటికీ, ఘనాపూర్ జాగీరులోని రైతులు నుండి రెవిన్యూ అధికారులు నిర్బంధంగా శిస్తు వసూళ్ళు చేశారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. మోహనరావు నేడు శాసనసభలో కాల్‌ఎటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ తెల్పారు.

ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొనిరాగా కరువు ప్రాంతంగా ప్రకటించబడిన గ్రామాలలో శిస్తు వసూళ్ళను పూర్తి చేయలేదని తెల్పారనిఅన్నారు.

ఈ ప్రాంతంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయనీ, నిర్బంధ వసూళ్ళవల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని శ్రీ మోహనరావు అన్నారు.

ఘనాపూర్ బ్లాకులోని గ్రామాలన్నింటినీ కరువు ప్రాంతంగా ప్రకటించి శిస్తు రెమిషన్ యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానం చెబుతూ గత సంవత్సరం డిసెంబరు మాసంలో ఆ ప్రాంతం కరువు ప్రాంతంగా ప్రకటించడం జరిగిందని అన్నారు.

పల్లగుట్ట గ్రామంలో గ్రామాధికారులు 3 వేల రూపాయలు భూమి శిస్తు క్రింద వసూలు చేసినమాట వాస్తవమనీ మంత్రి అంగీకరించారు. అక్కడి రైతులు పంటల రాబడిపై శిస్తు రెమిషన్ లు లెక్కగట్టి, రైతులు అదనంగా చెల్లించివున్న మొత్తాలను వచ్చే సంవత్సరం భూమిశిస్తు క్రింద జమకట్టటం జరుగుతుందని ఆయన చెప్పారు.

పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో, ప్రక్కనున్న పంటభూములకు శిస్తు రెమిషన్ ఇచ్చినప్పటికీ,ఆ ప్రక్కనున్న పచ్చికభూములు నుండి మామూలుగా శిస్తువసూలుచేయటంపై సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ పంటభూములకు ప్రక్కనేవున్న పచ్చికభూములకు, పంటభూములకు ఎమేరకు శిస్తురెమిషన్ ఇవ్వబడిందో, ఆ రెమిషన్ వర్తిస్తుందని అన్నారు.

కార్మిక శాఖ పద్దుకు రు 2 కోట్లు పైగా ప్రతిపాదన

హైద్రాబాద్, మార్చి 17

రు. 2 కోట్ల 8 లక్షల 71 వేల మేరకుగల తన శాఖ పద్దులను రవాణా, కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించారు.

పన్నుల రూపంలో రవాణాశాఖ ఆదాయం రు 7.39 కోట్లని అంచనా వేసినట్లు ఆయన చెప్పారు.ప్రయివేటు ఆపరేటర్లనుండి పర్మిట్లు రిన్యూల్ మూలంగా రు. 64 లక్షలు వస్తుందని అన్నారు.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలమధ్య రవాణా పన్నురేట్ల సమన్వయీకరణ జరుగుతున్నదని చెప్పారు.

స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ పని సంతృప్తికరంగా లేనిమాట వాస్తవమే నని, దానికి ఈ పరిస్థితి నివారణకు ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నదని అన్నారు.

మార్చి నెలాఖరులోగా బస్సుల బాడీలను నిర్మించే విభాగం పని ప్రారంభిస్తుందని అన్నారు.

ముందుముందు ఆర్. టి. సి కార్పొరేషన్ ప్రజలనుండి రుణాలు తీసుకుంటుందని అన్నారు.

కార్పొరేషన్‌కు 2,071 వాహనాలుగలవనీ ఆదాయం రు.794 లక్షలు,ఖర్చు 790 లక్షలు వున్నదని అన్నారు.

మిగతా రూట్లను జాతీయం చేయటానికి డబ్బులేక ఆగవలసివచ్చిందన్నారు.

ఆఫ్రికాలో సైనిక తిరుగుబాటులు

ఘనాలో అధ్యక్షుడు డా॥ క్వామే నుక్రుమాను సైనికతిరుగుబాటుదారులు పదవినుండి తొలగించినరాటినుండి ఆఫ్రికాలో జరుగుతున్న ఘటనలను భారతీయ పత్రికలు పరిశీలించి దానికి ప్రయత్నించుతున్నాయి. తిరుగుబాటు పలితంగా, ఘనా హుజీ సర్వసైన్యాధ్యక్షుడుగా జనరల్ అంక్రాహ్ అధికారంలోనికి వచ్చారు. ఈ ఘటన దేనితోనూ సంబంధం లేని పరిణామంకాదు.

గత 12 మాసాలలో ఆఫ్రికాలో ఎనిమిది చట్టబద్ధ ప్రభుత్వాలను సైనిక తిరుగుబాటు దారులు కూలద్రోశారు.

ఈ తిరుగుబాటులను అక్కడి ప్రజాతంత్ర శక్తులు సాయంగావున్న శక్తుల ఐంహీనత, ఆయా దేశాలలో సాంఘిక, రాజకీయ శక్తుల అపరిపక్వత కారణమని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆఫ్రికాలో జరిగిన అన్నితిరుగుబాటులను ఒకే గాట కట్టివేయడం తప్పిదమే కాగలదు.

అనిశ్చితపదులైన అశక్తులైన రాజకీయ వాదులను అధికారం నుండి తొలగించడానికి ప్రత్యేకంగా జూనియర్ పుష్కోగులతోసహా సైన్యంలోని దేశభక్తియుత వర్గాలు ప్రయత్నించు తున్నాయనడం నిరాకరించ వలసిన విషయంకాదు. 1960 లో జరిగిన టర్కీ విప్లవంతోసహా అరబ్ దేశాలలో యీ విధంగానే కొనసాగుతూ వచ్చింది.

అల్జీరియాలో తిరుగుబాటు

అయితే అల్జీరియాలో బెన్‌బెల్లాను తొలగించిన విషయానికి యిప్పుడు జరిగిన తిరుగుబాటులకు ముడిపెట్టరూడదు. అల్జీరియా తిరుగుబాటు జాతీయ విముక్త సంఘటనలోని వ్యక్తులకు చెందినదే. ఈ కొత్త ప్రభుత్వంలో అభివృద్ధి నిరోధక అప్రజాస్వామిక, విచారింపవలసిన విషయాలున్నప్పటికీ మునుపటి ప్రభుత్వం ఆర్థిక విధానాలనే అనుసరిస్తుంది.

ఉదాహరణకు, అల్జీరియాలో వున్న పెట్రోలియమ్ విషయంలో ఫ్రెంచి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొంటూ జాతీయ ఆదాయాన్ని పరిపుష్టం చేసుకొంటున్నది. నిరియాలోగూడా ఈ విధంగానే వుంది. కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరులను అవలంబిస్తున్న దాతిస్టు ప్రభుత్వం స్వతంత్రమైన భూసంస్కరణలను అమలుపరుస్తున్నది. ఇటీవలనే జాతీయకరణకు సంబంధించిన చర్యలు తీసుకోబడినాయి.

అయితే యీ తిరుగుబాటును ఆఫ్రికాలోని యితర తిరుగుబాట్లతో పోల్చి చూడగూడదు. ఈ తిరుగుబాటు దారుల రాజకీయ వ్యవహారా లేమిటో, దేశభక్తియుత వ్యవహారా లేమిటో యింకతరకు బయటపడలేదు.

కాని యీ తిరుగుబాటులలో సామ్రాజ్యవాద అదృశ్య హస్తం వున్నదన్న విషయం వాస్తవం.

గత నవంబరులో కాంగోలో రెండవ తిరుగుబాటు జరిగింది.

తరువాత, దహోమీ, కేంద్ర ఆఫ్రికా రిపబ్లిక్, ఎగువవోల్టా, నైజీరియా, యిప్పుడు ఘనాలో తిరుగుబాటులు జరిగాయి.

వీటన్నిటిలోనూ సామ్రాజ్యవాదులకు, నయావలస వాదులకు అనుగుణుడు మనుగులాత్తే వారు అధికారం హస్తగతం చేసుకున్నారు. ఉగాండాలో గూడా యిలాంటి తిరుగుబాటు జరిగేదేగాని, ప్రధాని మిల్టన్ ఒబేటో తగిన చర్యలు గైకొన్నారు.

ప్రస్తుత ప్రభుత్వాలలో ఎదేశీ పెట్టుబడులు పెట్టడానికి నయావలసవాదులకు అనుమతించివున్న మునుపటి ఫ్రెంచి వలస నైజీరియా లాంటి సభ్యమ దేశాల అనుకూల ప్రభుత్వాలకు, ప్రజా జాతీయవిముక్తి పుష్యమంతో స్వాతంత్ర్యం సంపాయించబడి పారిశ్రామికీకరణకు తగిన చర్యలు తీసుకుంటున్నఘనాలాంటి దేశాలుచున్న వ్యత్యాసం వుంది.

ఘనాలో పారిశ్రామికీకరణ జరుగుతున్నది. ఆర్థిక సంపద పురోభివృద్ధి గావించ ఒకుతున్నది. ప్రభుత్వరంగం విస్తరిస్తున్నది. సోషలిజం వైపుకు అలీనా దేశాలు ముందుకు పోతున్నాయి. కాబట్టి రెండు దేశాలున్న వత్యాసం మనం చూడాలి.

నుక్రుమా ఆఫ్రికా దేశాల నాయకులలో ఒకడు.ఆఫ్రికా ఖండం బక్కగా ఉండాలని చూశాడు. వలసవాదుల, జాత్యహంకారవాదుల పరిపాలనలో క్రుగ్గుతున్న దేశాల స్వాతంత్ర్యానికిసహాయంగాఆయనవున్నాడు. ఈ చిన్న చిన్నదేశాల ఐక్యతగా వుండే సామ్రాజ్యవాదుల, నయావలస వాదులపరుగురికావని ఆయన అన్నాడు. ఘనాలో అన్నరంగాలు విస్తరించాయి. ఆర్థిక రంగం, ప్రకారోగ్యం, విద్య అన్నీ పురోభివృద్ధి చెందాయి. పశ్చిమ దేశాలకు నుక్రుమా కాపలైరవుకులాగా తయారయ్యాడు.

సాధారణ పద్ధతి

ఆఫ్రికా విముక్తి ఉద్యమాలకు వ్యతిరేకంగా సాగిస్తున్న సామ్రాజ్యవాదుల, నయావలస వాదులఘన ఆఫ్రికా స్వాతంత్ర పోరాటంలో ప్రదమంగా నిలబడుతున్నది.

సైనిక తిరుగుబాటులకు మూల కారణమయిన ఈ వలసవాదుల పన్నాగాలు ప్రస్తుతయీ విషయంలో బాగా వెల్లడిగా గలవు. రోడీషియాలో శ్వేతజాతి పరిపాలన, దీనికి తోడు, బ్రిటన్ కపటవాక్కం, వెర్వర్ సాలజార్ ప్రభుత్వాలకు అమెరికన్, బ్రిటన్ సహకారాలు చక్కగా బోధపడగలవు.

ఘనా తిరుగుబాటు చాలా విచారింపవలసినది. ఇది పాత వలస విధానంకంటే ప్రమాదకరమైనది. ఇది బాధ్యతారహితమైన, అధికారం లేని, నివారణోపాయం లేనిదని నుక్రుమా ఇటీవల తన పుస్తకంలో తెలియచేశాడు. ఆఫ్రికా అంతటా, ఆర్థిక విధానాలపై పెత్తనాలు చేయడమే, ఘనా నవ్వవర్గ ఆర్థికాభివృద్ధి పథకాన్ని నూతన అధికారులు విసర్జించారు. ఘనా ప్రభుత్వ రంగానికి కోత పెడుతూ ప్రకటించారు. ఘనా ఆర్థిక పురోభివృద్ధికి, స్వాతంత్ర్యానికి సాయంచేసిన సోషలిస్టు దేశాలు తమ సాంకేతిక నిపుణులను వుపసంహరించాలని డిమాండ్ చేశారు.

దీనివల్ల వారనుసరిస్తున్న నయావలస వాదుల పూజ, ఘనా స్వాతంత్ర్యమోదులను నాశనం చేయడంలాంటి ఘటనలు తేలిపోతున్నాయి. నయా వలసవాదుల అధికార నమాల్‌కు యిరువరకు కాంగో ఒక్కటే పెద్ద ఉదాహరణగా వుండేది. ఘనా అంతకంటే ఘోరమైనదిగా తయారయింది."

ఈ చర్య సామ్రాజ్యవాదుల "కొత్త బందిపోటు విధానం" అని ఆఫ్రికాలోని సామ్రాజ్యవాద వ్యతిరేక దేశాలైన గినీ,మాలి, అరబ్‌రిపబ్లిక్, టాంజానియా, కీన్యా,కాంగో, సోమాలి, వర్ధించాయి. సామ్రాజ్యవాదుల యీ దాడిని యెదుర్కొనేందుకు ఒక పథకాన్ని తయారు చేయవానికి యింకొక ఆఫ్రికా దేశాల శిఖరాలసభ జరగాలని పిలుపునివ్వాయి.

ఆఫ్రికా స్వాతంత్ర్యశక్తుల అశక్తతవల్ల, పొరపాట్లవల్ల సామ్రాజ్యవాదులు యిలాంటి తిరుగుబాటులలో విజయం పొందగలరని, వాటిని ఉపయోగించుకొనగలరన్న సత్యాన్నీ గుర్తించాలి.

క్వామే నుక్రుమాను బలపరుస్తూ గత 15 రోజులలో యీ యెనిమిది దేశాలుఇచ్చిన ప్రకటనలుగూడా మనం గమనించాలి. గినీ అధ్యక్షుడు సెకుటూరె. ఘనా అధ్యక్షుడు నుక్రుమాను గౌరవఅధ్యక్షులుగా నియమిస్తూ ప్రకటించడం గమనించాలి.

ఆఫ్రికా దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు ఆఫ్రో – ఆసియా దేశాల సంఘీభావానికి అందరూ సహాయంచేయాలి.

(న్యూఏజ్‌నుండి)

లంచంపట్టిన కర్నూలు స్పెషల్ ఆఫీసర్ సస్పెన్షన్

శాసన సభలో మంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 17

యస్. యస్. వి, సభ్యుడు శ్రీ టి. కె. ఆర్. చేసిన ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా, కర్నూలు ఫుడ్ స్పెషల్ ఆఫీసరు (కార్యవర్గి) గత సంవత్సరం అక్టోబరు 23 న లంచం తీసుకొంటుండగా పట్టుబడ్డారని, సాక్ష్యాధారంకోసం దర్యాప్తు పెండింగ్‌లోవుండగా డిసెంబరు 5 న ఆయనను సస్పెండ్ చేయటం జరిగిందని మున్సిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ చెంచురామానాయుడు నేడు శాసనసభలో చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వ పక్షాన ఎట్టి దాక్షిణ్యం జరగలేదని, సాక్ష్యాధారాలను సేకరించి ప్రభుత్వ ఉత్తర్వులకోసం రిపోర్టు రాగానే ఆ అధికారిని సస్పెండు చేయటం జరిగిందని మంత్రి చెప్పారు.

ఆ అధికారి పేరు డి. విశ్వనాథరెడ్డి అని ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

ఈ అధికారి శ్రీ యస్. సంజీవరెడ్డికి బంధువా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా తనకు తెలియదని మంత్రి చెప్పారు.

తెలుగు భాషను ప్రచారంలో పెట్టేందుకై మలేసియాకు మూడునెలలపాటు ఒక తెలుగు చెక్చరర్‌ను పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మలేసియాలోని ఆంధ్ర అసోసియేషన్ కోరిందని శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకుసమాధానంగా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులపై ఈ ఏర్పాట్లును చేయమని ఆంధ్ర సంఘం కోరిందని ఆయన అన్నారు. ఇందుకు 8వేల 700 రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా వేయబడిందని. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయనచెప్పారు. ఇందుకవసరమయ్యే వనేకీ మారకం కొరకు కేంద్రాన్ని అభ్యర్థించటం జరిగిందని ఆయన చెప్పారు.

సభ్యులడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ సాంస్కృతిక ప్రతినిధి వర్గాలను రాష్ట్రప్రభుత్వం పంపాలని, ఈ వ్యవహారం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిందని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ పైనేని లక్ష్మణస్వామి అడిగిన ప్రశ్నకు సమాధానంగా విజయవాడ పట్టణ అభివృద్ధికి ఒక సమగ్ర పథకాన్ని తయారుచేసే ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌ను అడగటం జరిగిందని మున్సిపల్ వ్యవహారాలమంత్రి చెప్పారు.

వాణిజ్యరంగంలో ఆశాభంగం కల్గించిన యూరప్

మనూభాయి షా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 17

వాణిజ్యరంగంలో, బడుగు దేశాలకు తమకు మధ్యగల అడ్డుగోడల్ని చేదించుకుని, పారిశ్రామికంగా వెనుకబడిన దేశాల ఇబ్బందులను దృష్టిలోకి తీసుకోవటానికి యూరపియన్ దేశాలు యిష్టపడక పోవటంవల్ల భారతదేశం ఆశాభంగం పొందినదని వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా రాజ్యసభలో నేడు చెప్పారు.

రోమ్ ఒప్పందాన్ని యూరపియన్ దేశాలు గౌరవించటంలేదని, అందువల్ల విదేశీ వాణిజ్య విషయంలో అప్పుడు ఎక్కడ వున్నామో, ఇప్పుడూ అక్కడే వున్నామని, శ్రీ మనూభాయిషా అన్నారు.

1965 సంవత్సరానికి 35 దేశాలతో భారతదేశం వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నదని, శ్రీ యమ్. సి. షా అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

'అంకమ్మగుడి' భూముల కుంభకోణం వెల్లడి

(పేజీ తరువాయి)

అమ్మాలని హైకోర్టు నిర్ణయం ఒకటున్న సంగతి యదార్థమేనా అని శ్రీ టి. వి.యస్. వలపతిరావు ప్రశ్నించారు. ఈ భూముల్లో ప్రభుత్వమే యింట్లు నిర్మించి, ఇప్పుడు అక్కడ వుంటున్న పేదలకు అద్దెకిచ్చే ప్రతిపాదన వుందా? అనికూడా ఆయనఅడిగారు.

ఈ విషయాలన్నింటినీ కమిటీ పరిశీలిస్తుందని మంత్రి జవాబు చెప్పారు.

పేద వాళ్ళని అక్కడనుండి వెళ్ళగొట్టి 11 ఎకరాల ఇండ్ల స్థలాన్ని చౌకగా ధనవంతులకు అమ్మటం, లేక వేలం చేయటం అనుచితంకాదా? అని పిల్లలమర్రి అడిగారు.

ఆ భూముల ధర కనీసం రూ 6 లక్షలు వుంటుందని శ్రీ వావిలా అన్నారు.

గుడిసెలలో నివశిస్తున్న పేదవారిని ఖాళీ చేయించడానికి కో ఆపరేటివ్ సొసైటీ యత్నిస్తున్నదా? అని పిల్లలమర్రి అడిగారు.

దానికి మంత్రి ఏలో సుదీర్ఘ సమాధానం యిచ్చటం ప్రారంభించే సరికి, పిల్లలమర్రి లేచి మంత్రిగారు సూటిగా జవాబు చెప్పకుండా పెద్ద ఉపన్యాసం యిస్తున్నారని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

నాధోరణిలో నన్ను చెప్పనీయండని మంత్రి అన్నారు.

ఈ భూముల్ని కో-ఆపరేటివ్ సొసైటీ ఏవో నామమాత్రము ధరలకు, పొందేటట్లు కమిటీ చేసే అవకాశం వుందని వావిలాల చెప్పారు. ఈ భూమి విక్రయానికి నియమించిన కమిటీలో సభ్యులెవరని మంత్రిని ప్రశ్నించారు. సభ్యుల పేర్లు తెలియవని మంత్రి అన్నారు.

రాజ్యసభ సభ్యులు శ్రీ కె. వెంగళరెడ్డి గుంటూరు దేవాలయ భూముల విక్రయకమిటీ సభ్యులని మంత్రి చెప్పారు. శ్రీ వెంగళరెడ్డి రాజ్యసభ సభ్యులని మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

వెంగళ రెడ్డి ముఖ్యమంత్రి గారిసోదరుడని తెలిసినూడా న్యాయశాఖమంత్రి తనకు తెలియదనటం న్యాయశాఖ మంత్రికి న్యాయం కాదని తెన్నేటి అన్నారు.

ఆ సంగతి తెలిసినూడా సభ్యులు గుచ్చి, గుచ్చి అడగటం న్యాయం అయితే, ఇదీ న్యాయమేనని మంత్రి అన్నారు.

ఇటువంటి కమిటీలను కాంగ్రెస్‌వారితో నింపివేయటంవల్ల ఈ చిక్కులన్ని వస్తున్నవని శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు అన్నారు.

కాంగ్రెస్ వాళ్ళలో గుడిసె, గుళ్ళోలింగాన్ని మింగే వాళ్ళున్నారు కాబట్టి కమిటీలో ఇతర పక్షాల వాళ్ళని కూడా వేస్తారా? అని ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వలపతిరావు అభ్యంతరం చెబుతూ, శ్రీ సర్వేశ్వరరావు ప్రశ్న కాంగ్రెస్ పార్టీపై నిందమోపేదిగా వుందని అన్నారు.

పిల్లలమర్రి: కాంగ్రెస్ పార్టీలో అటువంటి వాళ్ళులేరని మీరనగలరా?

చలపతిరావు: అటువంటివాళ్ళుమీర్లోనూ వున్నారు.

మంత్రి: ప్రతిపక్ష సభ్యుడు అటువంటి వ్యాఖ్యానం చేయటంసరిగాదు. శ్రీ సర్వేశ్వరరావు వ్యాఖ్యానంవల్ల అటువంటివాడు ఒక్క కాంగ్రెస్‌లోనే వున్నారని అర్థం వస్తున్నది.

డిప్యూటీ స్పీకర్: కాంగ్రెస్‌లో అందరూ అటువంటివాళ్ళేనని ప్రతిపక్షంవారు అనటం లేదు.

ఇతర కోట్లులవారినికూడ దేవాలయ భూముల విక్రయ కమిటీలలో నియమిస్తారా? అని అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు యిస్తూ ఈ సూచనను ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని అన్నారు.

పట్టణాలస్థాయిలో ఈకమిటీలను ఏర్పాటు చేయటంవల్ల నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి అవకాశం ఉండదేమోనని తెన్నేటి అన్నారు.

స్థానిక కమిటీలయితేనే అక్కడి పరిస్థితిని సక్రమంగా, క్షుణ్ణంగా అర్థంచేసుకోవడానికి వీలుంటుందని మంత్రి అన్నారు.

ఎవరయితే ఆ భూమిని కొనదలచారో? ఆ వ్యక్తినే విక్రయకమిటీలో నియమించటంలో ఔచ

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన మునిగే గ్రామాలకు, భూములకు నేటి మార్కెట్ ధరపై పరిహారం

లేనిచో శాంతియుతమైన పోరాటం తప్పదని

శ్రీశైలం ప్రాజెక్టు మునక బాధితుల మహాసభ హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

కర్నూలు, మార్చి 17

శ్రీశైలం ప్రాజెక్టు మూలంగా మునిగిపోగల భూములకు, గ్రామాలకు ప్రస్తుత మార్కెట్ ధరపై నష్టపరిహారం యివ్వాలని పగిడాలలో జరిగిన ప్రాజెక్టు మునక బాధితుల మహా సభ తీర్మానించింది. లేనియెడల శాంతియుతమైన పోరాటం తప్పదని అది ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

కర్నూలుజిల్లా, సంగికొట్టూరు తాలూకా పగిడాల గ్రామంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం గారి అధ్యక్షతను శ్రీశైలం ప్రాజెక్టు నీటి మునక బాధితుల అఖిలపక్ష మహాసభ జరిగింది. మహబూబు నగర్ జిల్లా అలంపూరు, కొల్లాపురం, వనపర్తి తాలూకాల నుండి, కర్నూలు జిల్లా సంగికొట్టూరు తాలూకా నుండి వెయ్యిమంది ప్రతినిధులు హాజరైనారు. ప్రారంభోపన్యాసకులుగా శ్రీ వావిలాల, గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ; (రాష్ట్ర) రైతు సంఘ ఉపాధ్యక్షులు), ఉపన్యాసకులుగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఎం. ఎల్. ఏ. (శాసనసభ ప్రతిపక్ష నాయకులు) శ్రీ వై. పి. కృష్ణారావు (రాష్ట్ర) రైతుసంఘ ప్రధాన కార్యదర్శి) శ్రీ సి. వెంకటకృష్ణారెడ్డి శ్రీ సురవరం, హరిశ్చంద్రా రెడ్డిగార్లువచ్చారు. సభకుహాజరైనారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ వల్లపురెడ్డి వీరారెడ్డిగారు స్వాగతోపన్యాస మిచ్చారు.

తరువాత కర్నూలు జిల్లా రైతుసంఘాధ్యక్షులు, శ్రీశైల నీటిమునక బాధితుల అఖిలపక్ష సంఘ కార్యదర్శి అయిన శ్రీ వైస్వామి రెడ్డిగారు మాట్లాడుతూ, మారుమూలగల గ్రామంలో జరిగిన మహాసభ నాటినుండి జరిగిన పనిని తెలియ జేశారు. నష్టపరిహారముగా ఈనాటి న్యాయమైన ధర ఇవ్వాలనీ ఈమహాసభప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకం కాదనీ ఇది అఖిలపక్ష వేదిక అనీ మునక బాధితులవేదిక అనీ తెలిపారు. రాజకీయాంశాలు ఇందులో ఏమాత్రం చోటు లేదన్నారు. గ్రామాలలో కక్షలతో సుఖపడలేదనీ మునిగిపోయేటప్పుడు కక్షలు మాయుకొని ఐకమత్యములో ఎదుర్కొనకపోతే మన ఆస్తులే కాదుండా, మన ప్రాణాలుకూడా మునిగిపోతాయన్నారు. మనం శాంతియుతంగా ప్రభుత్వాన్ని ఒప్పించి న్యాయమైన నష్టపరిహారం పొందుదామని ప్రభుత్వం ఒప్పుకోకపోతే నొప్పించి కూడా మనకోర్కెలు సాధించుకోవాల్సిన అన్నారు. తుమ్మలూరు అనే గ్రామంలో ప్రభుత్వంవారు పారుదల పుంజ (బ. డి.) రు 600లు, మెట్ట భూమి రు 400 గా నిర్ణయించిందన్నారు.

శ్రీ తెన్నేటి ప్రసంగం

తరువాత అధ్యక్షులైన శ్రీ తెన్నేటి విశ్వనాథముగారు యిలా అన్నారు:

"ఇది చాలా విషాదమైన సంఘటన. చరిత్రలో వచ్చే కష్టాలు, అనేకం అందులో స్వయం కృతాపరాధములో వచ్చే కష్టాలు కొన్ని ఈనాడు 93 గ్రామాలు, కొన్నివేల ఎకరాల భూములు మునుపు జరుగుచున్నది. ఈ రోజున ఈ ప్రాజెక్టు నిర్మాణానికి చెయ్యవలసిన పనులన్నీ తయారుచెయ్యబడి ప్రాజెక్టు నిర్మాణము జరుగుచున్నది. దీనిని మార్చు చెయ్యలేము. దేశంలో, శాసనసభలో ఇంత మార్పు జరిగిన రుచూత దీనిని మార్చు చెయ్య లేము. మీరు కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకముకాదు. స్వామిరెడ్డిగారు ముఖ్యమంత్రితో ఈ సమస్యపై మాట్లాడి వచ్చిన తరువాత యేమీ పరిణమలేక నిస్సహాయులై వున్నట్లు మాట్లాడినారు. అందువల్ల ఈ సమస్యా పరిష్కారానికి ఈ మహాసభ యేర్పాటు చెయ్యబడింది. నష్టపరిహారము కావాలనేదే మీ మనసులో వున్నట్లు తెలుస్తున్నది. న్యాయమైన ధరరావాలని మీరు భావిస్తున్నట్లు వున్నది. కంటికి పట్నగా వున్నభూములు. నీటిపారుదల భూములు. 92 వేల యకరములు మహబూబ్‌నగర్, కర్నూలుజిల్లాలలో వున్నవి. దీనికి తగినంత పరిహారము రావాలి. ప్రాజెక్టును మార్పు చెయ్యాలంటే కష్టము. గట్టి ప్రయత్నముచేసి న్యాయమైన పరిహారము కోరాల్సిందే. ప్రభుత్వమువారు నష్టపరిహారంగా రు. 3 కోట్ల 62 లక్షలు అంచనా వేసినట్లున్నది. మెట్ట రు. 020 లు - మాగాణి రు. 1000 లుగా నిర్ణయించారు. ధర హెచ్చించాలంటే గ్రామ వారీగా మారు. ఆధారము రావాలి, క్రయ దస్తావేజులు (10 లేక 6 సంవత్సరములనుండి) వున్న పట్టేలు తయారు చెయ్యాలి. అసెంబ్లీలో వీటి ఆధారంగా మేము మాట్లాడుతాము. కోర్టుకు వెళ్ళినా మీరు సాధించగలరాంటారు. 3 వేలు ఇచ్చేబోట ఒక వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తే పోరాటము తప్పదు. ఇతర భోట్లకు పోవలసినప్పుడు చాలా ఆటేదనగా వుంటుంది. దీనికి నేను యెంతో ఆవేదన చెందుతున్నాను.

శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి

తరువాత శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి ఎం, ఎల్, ఏ. యిలా అన్నారు:

మనము దుఃఖములో వున్నాం. ఇది చాలా దురదృష్టకరము. నాయకులు సభలో పాల్గొన్నారు. శాసనసభలో నష్టపరిహారము, పునరావాసం గురించి నేను చెప్పుకొనే వున్నాను. వీరాపురం, తుమ్మలూరు అనే గ్రామాలకు నష్టపరిహారం కేటాయించినారు. ఈ నెల 4 వ తేదీ శ్రీ వెంగళరెడ్డి ఎం. ఎల్. సి. గారు కనపర్తి తుమ్మలూరు గ్రామస్థులు, ఇప్పటికి ఇవ్వబడిన నష్టపరిహారాన్ని యేకగ్రీవంగా తిరస్కరించారన్నారు.

ల్యాండు ఎక్విజిషన్ రూల్సు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కంటే మనకు అనుకూలంగా వున్నవి. రివిన్యూ అధికారులు గ్రామాలకు వచ్చి విచారణచేస్తే వారికి లెక్కలు చెప్పాలి. ఎంక్వయిరీ జరిగిన వెంటనే నష్టపరిహారం నిధులు తయారు చేస్తారు. దానిలో తక్కువవుంటే అసమ్మతి తెలపాలి. ఆంధ్రప్రదేశ్‌లో చాలా ప్రాజెక్టులు కట్టారు. ఇతరులోట్ల పునరావాసానికి చేసిన యేర్పాట్లు తెలుసుకోవాలి. మనకు అనుకూలమైన విధానాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలి. తుంగభద్రప్రాజెక్టు క్రింద సోలీషియమ్ 15% కలిపి ఇచ్చారు. ఇది కండ్లకుతుడుపుమాత్రమే. నాగార్జున ప్రాజెక్టులో ఇది లేదు. ప్రభుత్వము చట్టరీత్యా పోతామని చెప్పుచున్నది. మనము న్యాయమైన ధరలు చూపాలి. మన ప్రాజెక్టును ఎట్సగ్రేషియా ఇవ్వాలని కోరుకున్నాను. రాజకీయ పరిణామాలు లేకుండా అంతా కలసి దీనిపై కృషి చెయ్యాలని మనవిచేస్తున్నాను"

శ్రీ వావిలాల ప్రసంగం

తరువాత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఈక్రిందివిధంగా ప్రారంభోపన్యాసము చేశారు.

"దాపికలారా! నాకు ఒకచిన్న సంఘటన జ్ఞాపకమొస్తున్నది. ఇనుపదూలాలతో వస్తున్న లారీ ప్రక్కనవున్న జట్కా. దీని ప్రక్కన వస్తున్న సైకిల్‌వాడు లారీనుండి తప్పించుకొని పోవడాని ప్రయత్నము చేస్తుండగా లారీ మలుపు తిరగడం లారీలోవున్న ఇనపదూలాలు తగిలి జట్కా, సైకిల్ నాశనమైనవి. అదేవిధంగావున్నది మీ పరిస్థితి, ప్రాజెక్టు గురించి చెప్పే దానికంటే దాని నష్టాన్ని గురించి చెప్పాలి. ఇంతా ఎక్కువ యెత్తుపెంచివుంటే కర్నూలు పట్టణము మునిగిపోయివుండేది. ఇప్పుడు ఎత్తు తగ్గించారు. అయితే కొండల మధ్య వున్నది కాబట్టి చాలా దూరమువరకూ నీరు నిలుస్తుంది. ప్రాజెక్టు తగ్గించడము అలోచించిన లాభములేదు. ప్రభుత్వము తరి రేటు రు 1000/-, కుషిరేటు రు 200/-, తోపులు రు 2000/-ధరలు నిర్ణయించింది. 1946 లో సిద్దేశ్వరం ప్రాజెక్టు, సంగమేశ్వర ప్రాజెక్టు అన్నప్పుడు శ్రీ ప్రకాశంగారి హయాములో ఈ రేట్లు నిర్ణయించారు. శ్రీశైలం ప్రాజెక్టు రిపోర్టులో వున్న అంకెలు ఇవి. 1946 నాటి ధరలు వేసినారు. ఈనాటి ధరలు వెరగలేదా? మనను ప్రభుత్వమువారు 1946 ధరలకు అన్ని సరుకులు ఇప్పిస్తారా? దీనికి జవాబు యెవరు చెప్పాలి? మేము అసెంబ్లీలో కేకవేస్తే లాభములేదు, మీరు యిక్కడ కేక వెయ్యాలి. మా కేకను అక్కడ పలిత ముంటుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయ్యేటప్పుడు 1955 లో ఒక బిల్లు తెచ్చారు. ప్రాజెక్టు కాలువలు త్రవ్వుతూవుంటే ధరలు పెరిగిపోయాయి. కాబట్టి 1953 వ సంవత్సరములో వున్న ధరలకు భూములు ఇస్తామన్నారు. అక్కడ ధరలు పెరిగిపోయినాయి. ఇక్కడ మునకవల్ల ధరలు తగ్గిపోయినాయి. ప్రక్క గ్రామాలలో ధరలు పెరుగుతున్నాయి. మునిగే గ్రామాలధరలు తరుగుతున్నాయి, 3 వ పాయింటు నాజేయడం ప్రక్కనవున్న ధరఇమ్మంటే ఇస్తారు. పక్కీ లాభముకొరకు అప్పులు పోగొట్టుకున్నట్లు వున్నది మన పరిస్థితి. స్టాంపుడ్యూటీ తగ్గించి రిజిస్ట్రేషన్లు చేస్తున్నాము. ఇల్లాంటి తప్పులకు మనం ఈనాడు అనుభవించాల్సి వస్తున్నది. అవార్డు ఇవ్వకుండా డబ్బు ఇస్తున్నారు. ముందు మన వాదనవిన్న తరువాత అవార్డు ఇవ్వాలి. అవార్డు సు బాగా చూచి కృషి చెయ్యాలి. దీనికి నాగార్జునసాగర్ క్రింద జరిగిన ఒక పుదాహరణ ఇవ్వాలి. ప్రభుత్వము భూమి పన్ను ఒకపద్ధతిలేకుండా పన్నులు వేసినారు. తాము సాయిల్ సర్వే రీసెటిల్‌మెంటుచేసి పన్ను చెయ్యమన్నాము. పెట్టుకేస్ క్రింద కొన్ని కోర్టుల్లో చెయ్యాలి. పుస్తకం బలంగా వుండాలి. వీరాపురంలో కనిష్ఠ ధర రు 100/- గరిష్ఠ ధర రు 900/-. సాంబుత్రిలో కనిష్ఠ ధర రు 50/- గరిష్ఠ ధర రు 650/- లాంటి అక్విజిషన్ అన్న నాగార్జునసాగర్ మాదిరిగా లేదు. ఇక్కడ సాధారణ కాంపెన్‌సేషన్ వస్తుంది. ప్రాజెక్టు రిపోర్టు (1946) ప్రకారము నష్టపరిహారము వస్తాంది. అందువల్ల ఈ సభకు కొందరు రాదలము. రాకపోవడము ప్రయోజనము లేదు. ఇది అందరికీ వర్తించేది. పిల్లవాడు యేడిస్తేనే తల్లి అన్నంపెడుతుంది. ఉధృతమైన ఆందోళన లేకపోతే యేమీ జరగదు. కలరావస్తే అన్నరాజకీయాలవాళ్ళు వస్తారు. ఫారెస్టు ప్రాంతంలో పొలాలు ఇస్తామంటున్నారు. ఇది కూడా ఆలోచించాల్సి వున్నది. ప్రాజెక్టు మార్చే సమస్య అన్నప్పుడైతే దాని పరిహారము కోరడానికిలుచ్యం కాదేమో.

శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

తరువాత శ్రీ పిల్లలమర్రిగారు యిలా అన్నారు:

మన కార్యక్రమం పూర్తిచెయ్యడానికి చాలా వ్యవధి వున్నది. ప్రాజెక్టు 1973 కి పూర్తి అవుతుంటే, లేదో చెప్పలేము. చెయ్యాల్సింది చాలా వున్నది. అన్ని పార్టీల వారి సహకారము తీసుకోవడానికి మీరు పనిచేశారు. పొలాలన్నీ మునిగిపోతున్నాయి, మీ సంహా యివ్వండి. మీ సందేశాలు ఇవ్వకుండాంటే శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు నేను అవ్వటకురాను అన్నారు. శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు యే పార్టీకి చెందినవారుకాదు, వారు వస్తే కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు రాకపోవడము చాలా విచారకరము. ఇది ఒక బ్రహ్మాండమైన సమస్య. ప్రాజెక్టు వుండాల్సిందే. కాని ప్రజలను రక్షించాలి కూడా. ప్రాజెక్టు ప్లాను చేసేటప్పుడు ఎస్టిమేట్ మాత్రం చేస్తారు. మొదట రు. 50 కోట్లు అన్నారు. ఇప్పుడు రు. 42 కోట్లు అంటున్నారు. ప్లాను చేసేటప్పుడు ప్రజల సమస్య దృష్టిలోకి తీసుకోలేదు. 93 గ్రామాలు లక్షపైచిలుకు ఎకరాలు కష్టాలకు గురిఅయ్యేదానిని రిపోర్టులో పరిశీలన చేసి, దీనికి మార్గం ఆలోచించాలా వద్దా? ప్రభుత్వం ఇవంతా బాగా ఆలోచించలేదు. ఇంజనీయర్లతో ఈ విషయాన్నికూడా పరిశీలన చెయ్యించాలి. ఇంత నష్టము జరుగకుండ పరిశీలన ఎందుకు చేయించలేదు? రిపోర్టులో కాగితాలు ఎక్కువ, అక్షరాలు తక్కువగా వున్నవి. ప్రజలకు 3 కోట్ల 50 లక్షలు నష్టపరిహారము ఇస్తామన్నారు. ఇంద్లకు రు 60 ల మందికు 500 లు పరిహారము. పవర్ ప్రాజెక్టు కావాలి. దీనిలో ప్రజలు ఇమిడివున్నారు.

సారవంతమయిన భూములు మునిగిపోతున్నాయి. ప్రజలకోసం చట్టాలు చెయ్యాలి. అధవులలో భూములు ఇస్తామంటున్నారు. ఇది ఇచ్చేదికాదు. ప్రణాళిక ఈ సంవత్సరము రు 75 కోట్లకు తగ్గించారు. ప్రాజెక్టు మూర్కుకపోయినా ప్రజలకు స్వామిరెడ్డిగారు చెప్పినట్లు మేము వొప్పించడానికి ప్రయత్నం చేస్తాము. అది సాధ్యంకాకపోతే మీరు ఒప్పించాల్సి వుంటుంది. నష్టపరిహారం అనంగా ఇంకోక 3 కోట్ల 50 లక్షలు ఇస్తే యేమి పోతుంది. ఈ ప్రభుత్వం చేసే దురాలాకంటె ఇది యేమీ ఎక్కువకాదు. నాగార్జున ప్రాజెక్టులో కంట్రాక్టర్లదు ఇచ్చే లాభాలకంటే ఇది ఎక్కువకాదు. ఇదంతా ఐక్యతతో మాత్రమే అవుతుంది. ప్రజలంతా వచ్చి విని తెల్సుకోండి. ఒప్పించి, మెప్పించి మీరు సాధించుకోవాల్సి వుంటుంది. సిమెంటు ధర క్వింటాలుకు రు.లు పెంచారు. ఇసుకు ధర పెంచారు. వీటివల్ల ప్రాజెక్టు ధర పెరిగిందంటున్నారు. కాని పొలాల ధర పెరిగిందని ప్రాజెక్టుధర ఎందుకు పెంచకూడదు. మార్కెట్‌ధర ప్రభుత్వం తెలుసుకోలేదా?

రిజిస్ట్రేషన్‌లో వున్నది తప్పు, మీ పరిపాలనలో లంచాలిచ్చి రిజిస్టర్లు జరుగుచున్నవి.

(మిగతా 4 వ పేజీలో)

కొన్నిరకాల రంగు జబ్బులను టెలివిజన్ ఎక్కువ చేస్తుందా?

మానవ నేత్రాలపై టెలివిజన్ ప్రభావం ఏమిటి? దానిని ఎక్కువగా చూస్తూంటే కొన్ని రకాల రంగు జబ్బులు అధిక మవుతాయా? అనే విషయాలను తెలుకోవానికి, సోవియట్ దేశంలోనూ, ఇతర దేశాలలోనూ బోలెడంత పరిశోధన జరిగింది.

ఆ విషయమై జరిపిన ప్రయోగాలు తెలిపేది ఏమంటే, టెలివిజన్‌ను ఎక్కువగా చూస్తూవుంటే మామూలు మనిషి చూపులో ఏవిధమైన హెచ్చుతగ్గులు రావు. కాని, కొన్ని రకాల రంగు జబ్బులతో బాధపడే పిల్లలూ, వృద్ధులూ టెలివిజన్ చిత్రాలను ఎక్కువగా చూస్తే ఆ జబ్బులు అధికం కావచ్చు.

టెలివిజన్ నెట్టును చాలాసేపు ఉపయోగిస్తే మొట్టమొదట మన శరీరానికి అలసటకలుగుతుంది. రెండవది: ఆ చిత్రాలు ఎక్కువగా మినుకు మినుకుమంటూ వుంటాయి కనుక, ప్రత్యేకించి టెలివిజన్‌లో లోపంవున్నప్పుడు ఇది మరీఎక్కువగా వుంటుంది, కళ్లకు చాలా శ్రమకలుగుతుంది. సూర్యకాంతి కాలాలు వర్షపడలాంటి మన నేత్రాలు అలవాటు పడివుంటాయి. ఈ వర్షపడంలో రేడియేషను, వర్షపు పన్ను - అరుపన్ను పండలంలో ఎక్కువగా వుంటుంది. టెలివిజన్ కాలాలు వర్షపడంలో రేడియేషను నాలి. వైలెట్ మండలంలో ఎక్కువగా వుంటుంది. అందువల్ల టెలివిజన్ చిత్రాలను చూస్తే మనకంటికి అలసట ఎక్కువ అవుతుంది.

టెలివిజన్ చిత్రాలను చూసేటప్పుడు కన్నుల కదలిక ఎక్కువగా వుంటుంది. కొన్ని రకాల రంగు జబ్బులున్నవారికి మంచిదికాదు. వాడు టెలివిజన్ చిత్రాలను చూడకుండా వుండటం మంచిది.

అంతేగాక సోవియట్ పరిశోధనలు మరొక విషయాన్ని కూడా తెలియజేశాయి. హ్రస్వదృష్టి (షార్ట్‌సైట్) గలవారుగాని, కొద్దిరోజులక్రితమే కంటికి శస్త్రచికిత్స చేయించుకున్నవారుగాని ఎక్కువసేపు టెలివిజన్ చిత్రాలను చూడకూడదు.

ఆరోగ్యవంతులైనవారు టెలివిజన్ చిత్రాలను చూడడానికి ఏవిధమైన అభ్యంతరంలేదు. కాని టెలివిజన్ నెట్టు దీటుగిడివి వుంటే మంచిది. చూచేవారు, ప్రత్యేకించి పిల్లలు. నెట్టుకు కనీసం 2 మీటర్ల దూరంలో వుండి చూడాలి. హ్రస్వదృష్టి, దూరదృష్టి వున్నవారు కళ్ళజోళ్ళు పెట్టుకునిమాత్రమే చూడాలి.

సుకర్నో యే దేశాధిపతి

సుహర్తో ప్రకటన

సింగపూర్, మార్చి 16

తాను దేవునికి, ఇండోనేషియా పార్లమెంటుకి మాత్రమే బాధ్యుడనని, అధ్యక్షుడు సుకర్నో నేటిరాత్రి ప్రకటన గావించారని, జకార్తా రేడియో ప్రకటించింది. సుకర్నోయే ఇండోనేషియా అధిపతని జనరల్ సుహర్తో ప్రకటించారు. జనరల్ సుహర్తోకు అధికారాలను హస్తగతం చేసిన నాల్గురోజుల తర్వాత సుకర్నో ఈ ప్రకటన గావించారు.

తన స్థితిని గురించి దురభిప్రాయాలు ఏర్పడుతున్న దృష్ట్యా, ఈ ప్రకటన చేస్తున్నానని సుకర్నో చెప్పారు.

తన క్రింది వారిని నియమించే హక్కు అధికారం తనదేనని, వలవారిని నియమించాలని కొంతమంది చెప్పటానికి యత్నిస్తున్నారని అన్నారు.

అధ్యక్షుని ప్రకటన మూడవ డిప్యూటీ ప్రధాని చెరుమిసాలె జకర్తాలోని అధ్యక్ష భవనంవద్ద చదివారు.

సుకర్నోయే ఇంకా దేశానికి ఆధిపత్యం వహించుచున్నారని ఇండోనేషియా సర్వసేనాని జనరల్ సుహర్తో ప్రకటించారు.

సైనిక తిరుగుబాటు జరిగిందని ధాంధటం పొరబాటని, దేశాధిపతిగా, సర్వసైన్యాధిపతిగా, విప్లవ నాయకుడుగా సుకర్నోయే వుంటారని చెప్పారు.

మెర్డెకాలోని అధ్యక్ష భవనంలో, సుకర్నోతోనూ, ఇతర ఉన్నత సైనికాధికార్లతోనూ, చర్చలు జరిపిన అనంతరం సుకర్నో ఈ ప్రకటన గావించారు.

సుకర్నో తన కిచ్చిన అధికారాల మేరకు గత శనివారం తాను చర్యలు తీసుకున్నానని ఆయన అన్నారు.

అంతకు ముందు పత్రికా విలేకరులను సుకర్నో అధ్యక్ష భవనంలోనికి ఆహ్వానించారు. ఒక డచ్‌విమానకంపెనీతో బయల్దేరబోయే ఒప్పందంపై జరిగిన సంతకాల ఉత్సవాన్ని చూడమని ఆయన విలేకరులను కోరారు.

సైనిక దళాల సర్వాధిపతి ధరించే దుస్తుల్లో, అన్ని తన కంట్రోలులో వున్నట్లు ఆయన కనిపించారు. ప్రవర్తించారు.

సుబాంద్రియోకూడా సైనికాధికార్ల సహవేశానికి హాజరయ్యారు, అయితే ఒక గంట తర్వాత ఆయన వెళ్ళిపోయారు.

సుబాంద్రియోతో పత్రికా విలేకరులను మాట్లాడనీయలేదు.

సుబాంద్రియో నివాస గృహం ముందు కొందరు విద్యార్థులు పికెటింగ్ ప్రారంభించారు.

కవల పిల్లలు ఎందుకు పుడతారు?

మాస్కో, మార్చి 18

ఒకసారి కవల పిల్లలనుగన్న తల్లి, మరొకసారికూడా కవలపిల్లలను కనవచ్చు. అంతేగాక ఒకే కాన్పులో ఇంకా ఎక్కువ మందిని కూడా కనడానికి అవకాశం వుంది, ప్రపంచంలో సంభవించే జననాల స్థితి వివరణ చెక్కలు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాయి.

ప్రపంచంలో సంభవించే జననాలలో కవల పిల్లల పుట్టుకలు ఒకశాతం మాత్రమే వుంటాయని అంచనా. ఒకే కాన్పులో ముగ్గురు, నలుగురు పుట్టడం ఇంకా అరుదు.

ఒకే కాన్పులో ఒకరికంటె ఎక్కువ మందిని కనడం అనేది డెన్మార్క్, స్వీడన్, నార్వే, నెదర్లాండ్స్ దేశాలలో ఎక్కువ తరచుగా సంభవిస్తున్నాయి, బ్రెజిల్, కొలంబియా, పరాగ్వే దేశాలలో అలాంటి సంఘటనలు చాలా తక్కువగా జరుగుతున్నాయి.

కవలపిల్లలు జన్మించడానికి కారణాలేమిటో పూర్తిగా పరిశీలింపబడకపోయినప్పటికీ, చాలా సందర్భాలలో అది పారంపర్య లక్షణమని తెలుసు కొనబడింది. ఇందుకు ఐయన్నలో మన కొక ఉదాహరణ దొరుకుతుంది. అక్కడ ఒక స్త్రీ 11 సార్లు ప్రసవించింది. అందులో మూడుసార్లు కవల పిల్లలను, ఆరుసార్లు ముగ్గురేసి పిల్లలను, రెండుసార్లు నలుగురేసి. పిల్లలు చొప్పున మొత్తం 32 మందిని కన్నది.

రష్యాలో 18 వ శతాబ్దపు చివరి భాగంలో ఒక రైతు మొదటి భార్య ఒక కాన్పులో నలుగురిని, ఏడుసార్లు ముగ్గురేసి పిల్లలను, 16 సార్లు కవలపిల్లలను మొత్తం 69మందిని కన్నది. ఆయన రెండవ భార్యకూడా అలాగే రెండు కాన్పులలో ముగ్గురేసి చొప్పున అదు కాన్పులలో కవలలను కన్నది.

18వ శతాబ్దంలోని కార్పోవ్ అనేమరొక రైతుదగ్గర ఇరువురుభార్యలూ ఇద్దేహదిరిగా 72 మంది పిల్లలను కన్నారు.

బందరులో సహకార స్టోర్సు నిర్మాణానికి పురిట్లోనే సంధి?

బందరు, మార్చి 16

బందరులో సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు నిర్మాణానికి కాంగ్రెస్‌లోని లుకలుకల వల్ల, పురిటిలోనే సంధి కొట్టినట్లు తెలిసింది.

గత సంవత్సరం నుండి బందరులో సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు నిర్మాణానికి కృషి జరుగుతోంది. కాని కాంగ్రెస్‌లోని మతా తగాదాలు, అధికార వ్యామోహము, నిరంకుశ పద్ధతులవల్ల యింతవరకు స్టోరు నిర్మాణం కాకపోవుట విచారకరం. విజయవాడ, గుడివాడ మొదలైన పట్టణాలలో చాలా కాలం క్రితమే ఇవిర్పాటై పనిచేస్తున్నాయి. బందరులో సంవత్సరమున్నర క్రితమేకొందరు మిల్లర్లు, వ్యాపారస్తులుపోటాపోటీలుపడి తామే డబ్బుకట్టిస్టోరుకిజిస్ట్రేషన్‌కు ప్రయత్నించారు. స్టోరు పాలకవర్గంలో మిల్లర్లు, వ్యాపారస్తులు వుండరాదనే నిబంధన అడ్డువచ్చేసరికి ఎవరికబ్బి వారు తీసుకొన్నారు. మళ్ళీ తిరిగి ప్రారంభింపవలసి వచ్చింది. బందరు బ్లూరు అర్బన్ మిల్లు శ్రీ బూరగడ్డ నిరంజనరావు, శ్రీ వేమూరి వెంకట రత్నంగార్లు బందరుకు 7, 8 మైళ్ళ దూరంలోవున్న గ్రామాలనుండి కూడా స్టోరు నిబంధనల్లో బందరుకు 5 మైళ్ళ లోపు గ్రామాలు మాత్రమే వుండాలనియున్నా - సభ్యులను చెప్పించి స్టోరును తమ చెప్పుచేతల్లో వుంచుకోవాలని గూడు పురాసీ చేశారు. నిర్ణీత కాలానికి డబ్బు కూడా కిరాకరాపోతే సభ్యులను చేర్చుకొనుటకు టైమ్ పొడిగించుటకు బదులు తామే డబ్బు చెల్లించి నిరంకుశంగా తమకు అనుకూలమైన వారిని మాత్రమే పాలకవర్గంలోనికి తీసుకున్నారు. శ్రీ నిరంజనరావు అంతాతనేనేఅధ్యక్షులుగా వుండమన్నారంటూ తానే అధ్యక్షుడైనారు. జనరల్‌బాడీ సమావేశంలో ఒక వైపున సభ్యులు సంతకాలు జరుగుచూనే వున్నాయి. ఎన్నికల తతంగం మాత్రం పూర్తయింది. మొదటి సమావేశం బందరు బుట్టాయిపేట టపునుహాలులో అని అప్పానాలు అచ్చువేయించారు. తర్వాత టపును కొట్టివేసి బుట్టాయిపేట హాలుచేశారు. బందరు బుట్టాయిపేటలో, టపునుహాలు, బుట్టాయిపేటహాలు రెండు వున్నాయి, కొన్ని అప్పానార్లో టపును కొట్టివేయక పోవుటవల్ల కొందరు టపునుహాలుకో సమావేశమని అక్కడకు వెళ్ళారు. 1400 సభ్యులుగల జనరల్ బాడి సమావేశానికి మైక్ లేక అసలు కార్యక్రమం యేమి జరుగుచుందో తెలుసుకొనే అవకాశం లేకుండాపోయింది.

శ్రీ బూరగడ్డ నిరంజనరావుగారు ముందుగానే తయారు చేసుకొని వచ్చిన లిస్టు చదివి డైరెక్టర్లుగా ఎన్నికైనట్లు ప్రకటింప చేసుకొన్నారు. ఈడైరెక్టర్లలో కోఆపరేటివ్ నిబంధనలుపట్టకేకంగా కోఆపరేటివు సంస్థలకు లరాయిపడి తాను అధ్యక్షులుగావున్న సంస్థలు రద్దు కాబడి అప్రతిష్ఠపాలైన, కోఆపరేటివు సంస్థలకు ఎన్నుకోబడకూడని పెద్దన వ్యక్తులు శ్రీ కారిపర్ల సుబ్బారావుగారు. వారే పటుంబంలో ఇద్దరు పుండకూడదనే నిబంధన వున్నా దానిని పాటించకుండా శ్రీ బూరగడ్డ నిరంజనరావుగారు, తన సోదరుడు యిరువురూ డైరెక్టర్లుగా వుండుటమూలాన సభ్యులలోనే కాక నిరంజనరావుగారి స్వపక్షీయులలో కూడా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ స్టోరు సక్రమంగా నడిచేది కాదనీ, స్వంతానికి వినియోగించుకొనేందుకు జరుగుతున్న ప్రయత్నాలనీ స్పష్టమయింది. శ్రీ నిరంజనరావుగారి మురాలో మొదటినుండి స్టోరు నిర్మాణానికి కృషి చేసిన శ్రీ వడ్డి రంగారావుగారే యీ నిరంకుశ పద్ధతులకు విరుగువెంది స్టోరులో డైరెక్టరుగా తాను వుండి ప్రజలకు చేసే మేలు లేదు అసమ్మతిగా డైరెక్టరు పదవి రాజీనామా నివ్వాలని, వారితోపాటు శ్రీ పెట్టా సుబ్బయ్య, శ్రీ పురాణం రామకృష్ణశాస్త్రి, శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడుగార్లుకూడా రాజీనామా యివ్వనట్లు తెలుస్తోంది శ్రీ నిరంజనరావుగారి నిరంకుశ పద్ధతులు తన స్వపక్షీయులలోనే తిరుగుబాటు వచ్చింది. స్టోరు నిర్మాణానికి పురిటిలోనే సంధి కొట్టింది. శ్రీ నిరంజనరావుగారి. మురాలో వచ్చిన తిరుగుబాటును సద్దుకొనిరాజీ చేయుటకు శ్రీ నేనూరి వెంకటరత్నంగారు స్వజాతీయులను సమావేశపర్చి శ్రీ నిరంజనరావుగారి సోదరుని, మరొక డైరెక్టరును రాజీనామా యివ్వమని, అంతా రాజీపడి ఐక్యంగా పోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాని యీ రాజీ కూడా విఫలమయింది, ప్రస్తుతంమంత్రి శ్రీ కోట రామస్వామిగారు రాజీ చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో స్టోరు నిర్మాణం విషయం నిరంకుశ పద్ధతులు తీవ్ర అసంతృప్తిని కలిగించాయి. ప్రజలు స్టోరు వినియోగపడాలని వాంఛించేవారంతా ప్రమాదపుర్రగావున్నవారంతా సమావేశమై పార్టీ, గ్రూపు మరాతత్వాలతో ప్రమేయం లేకుండా నిస్వార్థంగా పనిచేయు వారిని ఐక్యంగా నిర్ణయించుకొనుట స్టోరు సక్రమంగా నడవటకు మార్గమని సూచిస్తున్నారు. దానికి మురా ప్రాబల్యం స్వార్థం కలిగిన వారు అంగీకరించుటలేదు. స్టోరు నిర్మాణం కాక మొదట్లోనే యింత తతంగం అంటా ప్రజల్లో విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం - కోఆపరేటివు డిపార్టుమెంట్ యీ స్టోరు నిర్మాణంలో జరిగిన అవకతవకలను సరిచే నిబంధనలను సరిగా అమలుజరిగేటట్లు, లోగడ జరిగిన ఎన్నికలు రద్దుచేసి సక్రమంగా, న్యాయబద్ధంగా ఎన్నికలు తిరిగి జరిపించి స్టోరు నిర్మాణానికై ప్రజాసహకారం వాంఛిస్తోంది. (వి. వి.)

సీతంపేట సమితి బడ్జెట్ నిరాకరణ

పాలకొండ, మార్చి 16

సీతంపేట ట్రైబల్ డెవలెప్‌మెంట్ సమితి జనరల్ బాడి సమావేశం నిన్న బడ్జెట్‌ను ఆమోదించడానికి నిరాకరించింది.

బడ్జెట్ ప్రతిపాదనల కనుమానంగా 9 మంది, వ్యతిరేకంగా 16 గురు సభ్యులు ఓటు చేశారు.

ఈ సమితికి శ్రీ యం. స్వామిదాసుగారు అధ్యక్షులు.

ఓటింగు జరగటానికి ముందు 12 గురు సభ్యులు వాకౌట్ చేశారు.

'పని నిలుపుదల'లో 28 న పాల్గొనండి

హైస్కూల్ టీచర్లకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యవర్గ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 16

సంయుక్తకార్యాచరణ సమితిఆదేశాన్నుదుకొని, మార్చి 28 "పని నిలుపుదల" కార

రేడియో

ఆదివారం మార్చి 20
శక 1887 : ఫాల్గుణ 29

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార సేవాసేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 ప్రాంజలి; 7-30 'అమరవాణి' 7-45 సుద్ద సంగీత్; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 బొమ్మరిల్లు: 9-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కోకా సత్యవతి; 1-00 హైదరాబాదీలే; 1-30 అం.వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

3-00 నాటిక-హైదరాబాదీలే; 4-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 కాశ్మీర్-రూపకం; 5-50 పద్యపఠనం; 6-00 అం. వా: 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం.వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 హైదరాబాదీలే: 7-00 తె.వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 సమస్యా పూరణం; 7-45 ఆంగ్లం; 8-00 కోకా సత్యవతి; 8-30 చిత్రతరంగిణి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-30 ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు; 10-30 అం.వా: 11-05 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 లలిత సంగీతం; 7-30 వి. రిలే; 7-45 తుమ్రీ; 8-00 అం. వా: 8-15 సంకీర్తనం; 8-30 మురాట్రోతలకు; 9-00 వాతావరణసూచన; 9-01 బర్సోం కేలియే; 9-30 కన్నడ శ్రోతలకు; 10-00 సర్గం; 11-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-00 రంగవల్లి; 1-30 అం. వా; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన; 2-01 ప్రాదేశిక సంగీత్; 2-10 ఉ. వా: 2-20 బాల వినోదం; 3-00 ఆత్మ వంచన-నాటిక; 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 వి. రిలే; 6-00 అం. వా; 6-05 ప్రాం; వా.-ఉర్దూ;(హైద్రాబాద్, కడవలుమాత్రమే) 6-15 ప్రాం.వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 వి. రిలే; 7-45 క్రీడారంగ సమీక్ష; 7-55 విరామ సంగీతం; 8-00 ఆంగ్లం; 8-15 ఈ మాసపు పాట; 8-20 నగరవాణి; 8-30 హైదరాబాదీ వలె; 8-45 పరిచయపత్రం; 8-55 ప్రస్తుతాంశము; 9-00 అం. వా; 9-15 ఉ. వా: 9-30 ఉర్దూ ప్రసంగం; 9-40 ఉత్తరాలకు జవాబులు - ఉర్దూ; 9-45 ఉర్దూ - నాటిక; 10-15 తుమ్రీ; 10-30 అం. వా; 10-35 వాతావరణసూచన-జన గణ మన-సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-30 హైద్రాబాదీలే; 7-45 సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

8-00 హైద్రాబాదీలే; 8-30 సంగీతామృతం; 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 2-10 ఎన్. సి. వసంతకోకిలం; 2-20 హైద్రాబాదీలే; 4-00: ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హైద్రాబాదీలే; 7-00 తె. వా: 7-15 హైద్రాబాదీలే; 8-30 చిత్రసీమ; 8-45 హైద్రాబాదీలే; 9-15 ఆంగ్లం; 9-30 వి. రిలే; 10-30 హైద్రాబాదీలే; 11-05 వాతావరణసూచన. నేటి భావన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం: 7-00 తె. వా: (193.5 మీటర్లపై గూడా) 7-15 మెల్లిసై: 7-30 చిత్రగానం: 8-00 అం.వా: 8-15 హిందూస్థానీసంగీతం: 8-45 ఆటవిడుపు; 9-30 కళారంగం; 10-0 హామవెళ; 10-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 వాద్యగోష్ఠి; 12-30 కీర్తనమాల; 1-00 పాశ్చాత్యసంగీతం; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 'ఏతాది పొయిగునా' సంగీత రూపకం; 3-00 వాతావరణ సూచన - సమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా: 6-05 ప్రాంతీయశెయిదిగళ్: (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన; 6-40 చెంగల్పట్ రంగనాథన్; 7-00 తె. వా: (193.5 మీటర్లపై గూడా) 7-15 వాద్య సంగీతం; 7-30 గీతమాలిక; 8-00 మీనా; 8-30 ఇతర ప్రాంత సంగీతం; 8-45 విరామ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 అం.వా: 10-35 వాతావరణ సూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

భద్రాచలం, కొత్తగూడెములో కాలేజీలు

స్థాపించాలని ప్రభుత్వానికి ఖమ్మంజిల్లా యువజన మహాసభ విజ్ఞప్తి

కొత్తగూడెం, మార్చి 16

భద్రాచలంలో కళాశాలను, కొత్తగూడెంలో పాలిటెక్నిక్ కళాశాలను నెలకొల్పాలని ప్రభుత్వానికి ఖమ్మంజిల్లా యువజన మహాసభ విజ్ఞప్తి చేసింది

ఖమ్మంజిల్లా యువజన సదస్సు కొత్తగూడెంపట్టణములో, శ్రీ ఎ.గురుప్రసాదరావు, (అడ్వకేటు)గారి వరివయ వాక్యములతో ప్రారంభమైనది. శ్రీ పువ్వాల నాగేశ్వరరావు (అడ్వకేటు) అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో శ్రీ యి. నారాయణసామి గారు యువజన పతాకమును ఆవిష్కరించారు. తరువాత శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి శ్రీ బాబా, కార్మిక నాయకులు శ్రీ విఠల్‌రావు వీరసావర్కర్‌గార్ల మరణంపట్ల సదస్సు గాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

ఈ సదస్సులో ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావుగారు పాల్గొని మాట్లాడారు.

యువజన సంఘాలకు రాజకీయాలు అవసరమా లేదా అనే అంశాన్ని ప్రస్తావిస్తూ, యిందులకు ప్రధాన సమస్య అయిన నిరుద్యోగసమస్యనుతీసుకొన్నట్లైయితే,ఆసమస్యా పరిష్కారానికి దేశంలో పరిశ్రమలమ జాతీయం చేయవలసిన అవశ్యకత ఎంతో వున్నదనీ, పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే, ప్రజల కొనుగోలుశక్తి, పెరిగేందులకు గాను, వ్యవసాయ దేశమైన యీ దేశంలో ప్రధానమైన, సక్రమమైన భూసంస్కరణలు జరుపవలసి యున్నదనీ, వివరించారు. దేశ స్వాతంత్ర్యము వచ్చి రెండు దశాబ్దాలు కావస్తున్నా సక్రమ భూసంస్కరణలు జరుగకపోవడంవలన పారిశ్రామికీకరణ జరుగకపోవడంవలన నిరుద్యోగ సమస్య దినదినము పెరుగుతూనే వున్నదనీ కాబట్టి రాజకీయాలు లేకుండా ఏ సమస్య విడిగా లేదనిఅన్నారు. దేశంలో తగినంత నీటి సంపద, జనసంపద మున్నప్పటికి కూడా డబ్బు లేదనే మిషతో ప్రతిదిన్న పనికి అడ్డంకిగా చూపుతున్నారనీ యిది వాస్తవంకాదనీ బ్యాంకుల జాతీయకరణ మూనె పరిశ్రమల జాతీయకరణ జరిపి దొంగ బంగారాన్ని వెలికి తీయడము, యిన్‌కంటాక్సు ఎగవేతను అరికట్టడము విదేశ వ్యాపారాన్ని జాతీయం చేయడంలాంటికనీస చర్యలను తీసుకొన్నచో ఆర్థికకోటు అనేది వుండవలసిన అవసరం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి నిజమైన బహుజన యువజనోద్యమాన్ని నిర్మించకపోతే మన్ముందు ప్రమాదాలను ఎదుర్కొనవలసి వస్తుందో వివరించారు.

తరువాత ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ సర్వదేవ భట్లరామానాథంగారు యువజనులు దేశరాజకీయ జీవితంలో నిర్వహించవలసిన కర్తవ్యాలను ఉద్బోధించారు.

తీర్మానాలు

ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు.

దేశరక్షణ నిబంధనలను, అత్యవసర పరిస్థితిని, తాష్కెంట్ ఒప్పందం దృష్ట్యా తక్షణం రద్దుచేయాలి.

రాజకీయ ఖైదీలందరిని, ఎట్టి వరతులు లేకుండా, విడుదల చేయాలి.

వీర వియత్నాం ప్రజల పోరాటాన్ని బలపర్చుతూ 1954 జినీవా ఒప్పందం అమలు జరిగేలాగు దాని అధ్యక్షురాలైన భారత దేశాన్ని కృషి చేయవలసినదిగా దిమాండు చేశారు. యిటీవల భారత ప్రభుత్వం కనబరుస్తున్న ఊగిసలాట వైఖరిని యీ సదస్సు నిరసిస్తూ ఉత్తర వియత్నాంపై మారణాయుధాలతోను విషబాంబులతోను అంతర్జాతీయ న్యాయసూత్రాలను కాలదన్ని దాడులు చేస్తున్న అమెరికా చర్యలను ఖండించింది.

యిటీవల బెంగాల్ ప్రజలు ఆహారాందోళన సాగిస్తున్న సందర్భంలో ప్రభుత్వం సాగించిన కాల్పులను,అరెస్టులను ఖండించింది.

ఆంధ్రలో మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దుచేయాలి.

ఎన్. జి. వో. ల న్యాయమైన కోర్కెలను బలపర్చుతూ మార్చి 28 న రాష్ట్రవ్యాప్తంగా కొనసాగించుచున్న సార్వత్రిక సమ్మెకు తన అండదండలను ప్రకటించింది.

కొత్తగూడెంలో పాలిటెక్నికల్ కళాశాల. భద్రాచలంలో కళాశాలతోపాటు కొత్తగూడెంలో టౌనుహాలు నిర్మించాలని వైజ్ఞానిక ప్రదర్శనపై పన్నులను రద్దుచేయాలని, మైనింగు స్టూడెంట్సు డిప్లమా. పూర్తికాగానే, అప్రెంటిస్ షిప్పుపెట్టుట అన్యాయమని. సరాసరి డిప్లొమావారిగానే గుర్తించాలనితీర్మానించారు.

వచ్చే మూడు నెలలో ఈ క్రింది తక్షణ కర్తవ్యాలను నిరూపించాలని తీర్మానించింది. (1) మే నెల 1 వ తేదీనాటికి రెండుచేల సభ్యత్వం చేర్పించాలి. (2) సార్వత్రికమైనన్ని తాలూకా మహాసభలు మే రెండవ వారంతానికి జరపాలి. (3) మే మూడవ వారంలో జిల్లా యువజనఉత్సవాలు, మహాసభ జరపాలి

ఈ క్రింది వారితో ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకోవటమైనది. శ్రీ ఎ. గురు ప్రసాదరావు అడ్వకేటు (అధ్యక్షులు) శ్రీ ఇ. నారాయణస్వామి (ఉపాధ్యక్షులు) శ్రీ వి. యిరేష్ బాబు - అడ్వకేటు (కార్యదర్శి) సి. హెచ్. రాజయ్య (సహాయ కార్యదర్శి) సభ్యులు : శ్రీ యు. కాశి, శ్రీ జ రాం. శ్రీ కె. పార్థసారథిబాబు, శ్రీ మందడపు వెంకటేశ్వర్లు. శ్రీ ఏ. నాగేశ్వరరావు, అడ్వకేటు, శ్రీ వేటగాని గోపయ్య. శ్రీ కె. రుక్మారెడ్డి, శ్రీ ఇంగా నర్సింహరావు. శ్రీ వెంపటి వెంకటేశ్వర్రావు. శ్రీ పల్లా సత్యం. శ్రీ వి. నాగభూషణం, శ్రీ పి. ఎం. ఎ. బాబు, శ్రీ టి. కె. బిక్షం.

ప్రకటిత ఆర్థిక విధానాలపై మార్పు లేదు

లోక్‌సభలో శ్రీ భగత్ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 12

ప్రభుత్వ ఆర్థిక విధానాల ప్రకటితలక్ష్యాలను వదలుకొనే సమస్య లేదని లోక్‌సభలో నేడు బడ్జెట్ ప్రతిపాదనను బలపరుస్తూ ఆర్థిక మంత్రిత్వశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ అన్నారు.

కేంద్ర బడ్జెట్ సాధారణ చర్చలో జోక్యంకలుగచేసుకొంటూ శ్రీ భగత్, ఆర్థిక ప్రగతి సాధించాలని, అందరికీ సమాన అవకాశాలను కల్పించడం, హెచ్చు తగ్గులను లేకుండా చేయడం లాంటి ప్రభుత్వ విధానాలు మొక్కుడికీ పోవని అన్నారు.

కేంద్రబడ్జెట్ ప్రతిపాదనవల్ల సోషలిజం నుండి వెనక్కు మళ్ళుతున్నా మన్నవారు యేఒక్క సంవత్సరపు బడ్జెట్ విడిగాతీసుకొని చూడగూడదని, ప్రతిబడ్జెట్ ఆర్థిక యంత్రగానికి ముడిబడి వుంటుందని ఆయన అన్నారు.

క్రమేణా సంవత్సరాల కాలంలో అభివృద్ధి సాధించాలని ఆయన అన్నారు.

నూతన పంచవర్ష ప్రణాళిక అరంభం భాగంగానే వచ్చే సంవత్సరం ప్రణాళికా వ్యయాన్ని తగ్గించామని ఆయన అన్నారు.

దోకు వ్యాపార జాతీయకరణ, వ్యక్తిగత ఆస్తులు రద్దు చేయడం ప్రభుత్వ విధానాలు కావాలని సభ గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగ విస్తరణను పరిమితంచేసే సమస్యేలేదని ఆయన అన్నారు.

ఈ ప్రతిపాదనలవల్ల ప్రభుత్వ రంగంగాన్ని వ్యవసాయ మౌలికాభివృద్ధికిగాని, లేక విద్యుత్ యంత్ర నిర్మాణ రంగాలకుగాని ఎలాంటి దెబ్బతగలదని ఆయన అన్నారు. బొకారో ఉక్కు ఫ్యాక్టరీ తప్ప, ఎలాంటి దీర్ఘకాలిక పథకాలను తీసుకోగూడదన్న నిర్ణయాలను వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరగనందువల్ల ధరలు పెరుగుతాయన్న భయం కొద్దీ తీసుకోలేదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ప్రభుత్వ రంగం పరిశ్రమల మొత్తం ఉత్పత్తుల విలువ 900 కోట్ల రూపాయలుంటుందనీ, 1947 నుండి జరిగిన మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి విలువలో ప్రభుత్వరంగం భాగ శాతం 2.8 నుండి 4.7 వరకు పెరిగిందని ఆయన అన్నారు

అసమానతను తొలగించడానికి మాత్రమే ప్రభుత్వ ఆర్థిక విధానం వుండగూడదని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగ విస్తరణ, సాంఘికాభివృద్ధి లాభాలక్రింద పన్నుల ఆదాయాన్ని,సంపణీని గమనించాలని ఆయన అన్నారు.

ఉత్పత్తి ప్రాధాన్యతగలదిగా మాత్రమే యీ బడ్జెట్ వుందని ఆయన అన్నారు.

పెట్టుబడులను తగ్గించేది లేదని ఆయన అన్నారు.

పన్నులు విధించడమంటే ప్రైవేటు దారులనుండి, ప్రభుత్వ ధనాగారానికి వనరులు మార్చు చేయడం గాదని. వనరుల సేకరణకు అది ఒక మార్గమని ఆయన అన్నారు.

కిరోసిన్‌తోసహా దిగుమతి అయిన విదేశీ వస్తువుల వినిమయాన్ని, అదుపులో పెట్టడానికి ఎక్సైజ్ రేటీలను విధించడం జరిగిందని ఆయన అన్నారు.

విదేశ సాయంమీద అధారపడినట్లు బడ్జెట్ చూపించారనడం సరిగాదని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరానికి విదేశ సాయం 800 కోట్ల రూపాయలు వుంటుందని బడ్జెట్‌లో తెలియచేసినా, యిందులో పి. యల్ 480 నిధులు, పాత అప్పులను తిరిగి చెల్లించే మొత్తలున్నాయని ఆయన అన్నారు. ఈ రెండు మొత్తాలను తగ్గిస్తే యీ సంవత్సరం విదేశ సాయం 140 కోట్లు మాత్రమే గత సంవత్సరం కంటే తక్కువేనని ఆయన అన్నారు.

శ్రీ ఉమానాథ్ దరఖాస్తు

తిరుచి, మార్చి 17

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకిచెందిన పార్లమెంటుసభ్యులు శ్రీఆర్.ఉమానాథ్‌తనపేరోలు గడువును ఒక నెలపాటు పొడిగించవలసిందిగా నేడు ధరఖాస్తు పెట్టుకొన్నారని తెలియవచ్చింది.

వీరి పేరోలు యీ నెల 23 వ తేదీతో ముగుస్తుంది.

మూతబడిన జౌళిమిల్లులలో 24 వేల కార్మికులకు నిరుద్యోగం

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రస్తుతం మూత పడిన 21 జౌళి మిల్లులలో 24 వేల మంది కార్మికులు నిరుద్యోగులుగా నున్నారని నేడు రాజ్యసభలో వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయిషా శ్రీ ధారియా ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ హామీలపై కొన్ని మిల్లులకు రుణాలు యిచ్చి సహాయం చేయడానికి నిర్ణయించామని తెలిపారు.

శ్రీశైలంప్రాజెక్టు

(3 వ పేజీ తరువాయి)

ఇంతమంది ప్రజల పునరావాసము సక్రమంగా జరగకపోతే, చాలా అనర్థాలు జరుగుతాయి. మునకవల్ల నిర్వాసితులయ్యేవాళ్ళకు పని కల్పించే పరిశ్రమలులేవు. ఈ ప్రాజెక్టు క్రింద ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి ధర పెంచండి. తక్కువ ధరకు ఉత్పత్తిచేసి యెవ్వరిని సంతోషపరచడానికి ఈ ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదీ? రైతులకు నష్టపరిహారము ఎక్కువ ఇచ్చి విద్యుచ్ఛక్తి ధరపెంచు. బ్రిటిష్ వాళ్ళ కాలంలో తుంగభద్ర ప్రాజెక్టు క్రింద ఎకరానికి గ్రేషియా 75% ఇచ్చారు. కృష్ణానదిలో నీరు వస్తుంది. అందులో మీ కన్నీళ్ళు కూడా కలపండి అంటే సరికాదు. దేశంకోసం నష్టపడండి అంటే దేశంలో మీరు కూడా ప్రజలే కదా! ఇప్పుడు అందనారు 42/- కోట్లు. ఇది ఇంకా పెరగదా? అదే విధంగా రైతులకు కూడా పెంచి ప్రాజెక్టు ఖర్చు ఇంకా 3 కోట్ల 50 లక్షలు పెంచండి. అంటే రు 45/- లేక 46/- కోట్లు చెయ్యండి. చేమిపోతుంది. దీనికి పెద్ద ఉద్యమము మీరులేవ దీస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ కృష్ణారావు ప్రసంగం

తరువాత ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పై. వి. కృష్ణారావుగారు ఈ క్రింది విధంగా మాట్లాడినారు:

"సమస్య తీవ్రతను అంతా చెప్పారు. నేనుప్రభుత్వాన్ని ఒకప్రశ్నఅడుగుతున్నాను. మీ 50 వేల మందికి నష్టపరిహారము తప్పక ఇవ్వమని ప్రజలు చెప్పారా? వేల యకరాలు వున్న జమీందార్లకు నష్టపరిహారము ఇస్తున్నారుగదా? ఈ 50 వేలమంది యెవ్వరినైనా దోచుకున్నారా? యెవ్వరినైనా కొల్లగొట్టినారా? మీది న్యాయమైన కోర్కె. న్యాయమైన నష్టపరిహారం యివ్వమంటే ప్రభుత్వం సంతోషంగా ఇవ్వాలి. మీరు ప్రాజెక్టుకట్టవద్దన్నారా? లేదు. ఇది మొత్తం 3 కోట్ల ఆంధ్రుల సమస్యగా తీసుకోవలసి వస్తుంది. తాడేపల్లిగూడెంలో జరిగిన రైతు మహాసభలో ఒక తీర్మానం చేశాము. నంది కొండక్రింద ఇంత పెద్ద సమస్య రాలేదు. సరియైన పరిహారం రావాలి, సాధించుకొనేది ఎలా అనేది నేను చెప్పతాను.

ఈ ప్రభుత్వము హుమాలు మాటలను వినివినిపించుకోదు. నా అనుభవములో ఈ పరిపాలకులు సులభంగా యేసమస్యనూ పరిష్కరించరు. అదనపు భూమి శిస్తు విషయమై బ్రహ్మాండమైన ఉద్యమం జరిగింది. కాని ప్రభుత్వము పట్టించుకోలేదు. నందికొండ ప్రాజెక్టు, ఆంధ్రరాష్ట్రము యెట్లా వచ్చిందో చాలా ఆందోళన తరువాత. ఈ వేళ పంజాబీ సుభా ఆందోళన ప్రారంభమైంది. తెలంగాణా భూమిశిస్తు ఆధారంగా పరిహారము, ఆంధ్ర ప్రాంతంలో తరముదేటు,మార్కెట్టురేటుఆధారంగా పరిహారం అంటున్నారు. అసమ్మతిగా అయినా ఇప్పుడే ఇచ్చే నామమాత్రపు పరిహారము తీసుకున్నట్లయితే మీరు ఆ భూములలో అడుగుపెట్టితే మిమ్మల్ని ప్రాణిక్యూటు చేస్తారు. ట్లాకులుగా ఇస్తున్నారు. సమస్యను ముక్క ముక్కగా విడదీసి దీనిని నీళ్ళుగారుస్తున్నారు. డబ్బు తీసుకోవడము సరియైనది కాదు. తీసుకో వద్దంటే, కోర్టుకుకూడా డబ్బు తీసుకోకుండా పోవాలి. సమష్టి కార్యాచరణ నిర్ణయించుకోవాలి. ఏ రూపంలో - నిరసన వ్రతమా,ప్రదర్శనా,అన్నీకలిసిచెయ్యాలి.కార్యాచరణబలవత్తరంగా వుండాలి. మహారాష్ట్రలో సత్యాగ్రహం చేశారు. ఇప్పుడు ఇచ్చే ధర చట్టరీత్యా చెల్లవచ్చుగాని న్యాయము కాదు. తొందరపడి డబ్బు తీసుకుంటే అది మనకు నష్టము తెస్తుంది. కౌలుదార్లు, వ్యవసాయ కూలీలు, బంజరుసాగుచేసేవారిసమస్య కూడా ఇందులో ప్రతిబింబించాలి. ఇది పార్టీ లేక గ్రామ సమస్య కాదు. ఇది ఒక 50 వేల మంది ప్రజల సమస్య మాత్రమే కాకుండా యావదాంధ్ర ప్రజల సమస్య. ఈ సమస్య పట్ల ఆంధ్ర రైతాంగమంతా నిలుస్తుందని నేను హామీఇస్తున్నాను.

తర్వాత డాక్టర్ వెంకటరెడ్డి (క్యాకూరె) శ్రీ సురవరం వెంకట్రామారెడ్డి, శ్రీ పి. వెంకట్రామారెడ్డి (గణపవరం) శ్రీ సుదర్శనవర్మ (వెలుగోడు)గార్లు మాట్లాడారు.

తరువాత ప్రతినిధుల సభలో శ్రీ పై. స్వామిరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానం యేకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానం

"శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణమువల్ల నిర్వాసితులగు ప్రజల ఇండ్లు, భూముల నష్టపరిహారము ఈనాటి న్యాయమైన ధర ఆధారంగా కోరుటకున్నూ, సరియైన పునరావాస సౌకర్యాలు లభించే జీయుటకున్ను ప్రభుత్వమువారి దగ్గరకు రాయబారము పెట్టుటకు, ఇంకా ఇతర శాంతియుతమైన పోరాట పద్ధతులు సాగించుటకు ఈ మహాసభ తీర్మానించు చున్నది."

ఈ క్రింది వారిని కార్యవరణ కమిటీగా ఎకగ్రీవంగా ఆమోదించింది. శ్రీ ఏ. వెంకట కృష్ణారెడ్డి ఎం. ఎల్. ఏ. (అధ్యక్షుడు,(శ్రీ సురవరంవెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ పై. స్వామిరెడ్డి కార్యదర్శి: శ్రీ పల్లపు రెడ్డి వీరారెడ్డి, కోశాధికారి: శ్రీ కె. గోపాలరావు సహాయ కార్యదర్శి ఇంకా 35 మందితో కార్యావరణ సమితి యేర్పుకోబడింది.

కార్యావరణ సమితినుండి పదకొండు మందితో ఒక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ పై. వి. కృష్ణారావుగారిని ఎన్. అపీషియో సభ్యులుగా ఆమోదించారు.

మార్చి 26 న ముఖ్యమంత్రి దగ్గరకు పోవడానికి ఒక రాయబార కమిటీని ఎన్నుకున్నారు.

ప్రతినిధుల సమావేశం ముగిసినాక వెయ్యి మంది ప్రతినిధులు, నాయకులు వూరేగింపుగా బహిరంగసభ జరిగేచోటికి వచ్చారు. పగిడాల గ్రామ ప్రజలు తంతోవ తంగాలుగా కిరేగింపును వ్యాంబు వాయువ్యాలతో తీసుకొని వచ్చారు. దాదాపు అన్ని గ్రామాల నుండి ప్రతినిధులు వచ్చారు. పగిడాల గ్రామప్రజలు ప్రతినిధులను వక్కని భోజన వసతులు యేర్పాటుచేసినారు. బహిరంగ సభకు 4 వేల మంది ప్రజలు వచ్చి నాయకుల ప్రసంగాలు విని చాలా వుత్సాహపడినారు. మహాసభ చాలా విజయవంతంగా జరిగింది.

రేడియో కంట్రోలుతో నడిచే బస్సులు

మాస్కో, మార్చి 18

త్వరలోనే సోవియట్ దేశంలో రేడియో కంట్రోల్లు బస్సులు ప్రవేశపెట్ట బడతాయి.

ఆటోమేటిక్ కంట్రోల్ పద్ధతిక్రింద బస్సులను నడిపే పద్ధతి ఏర్పాటు రూపొందింపబడి చెలియాబిన్‌స్కులో పరీక్షింపబడింది. ఆ పరీక్షలవల్ల తేలినదేమంటే ఒక్క నిమిషంకూడా తీసుకోకుండా బస్సులను టైము ప్రకారం నడుపవచ్చు.

ఆ ఏర్పాటు ప్రకారం, ప్రతి బస్సులోనూ ఒక ట్రాన్స్‌మిటరు అమర్చబడుతుంది. డ్రైవరు కూర్చునేచోట అది అమర్చబడుతుంది. ఆ బస్సు దాని ప్రయాణమార్గంలో (రూట్‌లో) నడుస్తుండగా ఎప్పటికప్పుడు సంకేతాలు పంపుతూవుంటుంది. ఆ మార్గంలోని చెక్‌పోస్టులలోవుండే కంట్రోల్ పరికరాలు ఆ సంకేతాలను అందుకుంటూ దానికి ఆజ్ఞల నిస్తూవుంటాయి.

ఆ బస్సు, చెక్ పోస్టు కి 50 మీటర్ల దూరంలోకి రాగానే, అక్కడి కంట్రోలు పరికరాలు, బస్సుపంపే సంకేతాలను అందుకో నారంభిస్తాయి. బస్సు చెక్ పోస్టును చేరుకోగానే, బస్సు బయలుదేరిన చోట అమర్చబడే రోడ్డుకు రేడియో సంకేతం చెడుతుంది. అక్కడ అమర్చబడిన ఒక ప్రత్యేక సాధనం, ఒక కాగితం పేపుమీద ఆ చెక్‌పోస్టు నెంబరును, బస్సు నెంబరును నమోదుచేస్తుంది. ట్రాఫిక్ కార్యక్రమంలో ఏ వైనా మార్పులు చేయవలసివస్తే ఆ విషయాన్ని ప్రత్యేక సాధనం నిర్ణయించుతుంది.

ఈ కొత్త పద్ధతివల్ల ట్రాఫిక్ వేగం 8 శాతం పెరుగుతుంది,

రాజస్థాన్‌లో రు 50 లక్షల పన్ను తగ్గింపు

జైపూర్, మార్చి 16

1966-67 వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొన్ని పన్నులను రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బాలకృష్ణకాల్ నేడు రాజస్థాన్ శాసన సభలో ఉపసంహరించారు. దీనివల్ల రాష్ట్ర బడ్జెటులో 40 నుండి 50 లక్షలువరకు కొరత యేర్పడుతుందని ఆయన అన్నారు. అయితే దీని కొరత యెలా తీర్చాలో నిర్ణయించబడలేదని ఆయన అన్నారు.

తోళ్ళమీద, నూనె, పశువరణాల మీద, 5 శాతం పన్ను తగ్గింప బడుతుందని ఆయన అన్నారు. పశువులఎగుమతిపైపన్ను మాత్రం వుంటుందని ఆయన అన్నారు.

ఆభరణాల ఎగుమతి పై అమ్మకం పన్ను వుంటుందని, రాష్ట్రాలమధ్య జరిగే ఆభరణాల వ్యాపారంపై రెండు శాతం మాత్రమే అమ్మకం పన్ను వుంటుందని ఆయన అన్నారు.

(అరాచక చర్యలను అణిచి వేస్తాం)

న్యూఢిల్లీ, మార్చి 17

జాతీయ సమైక్యతకు, భంగం కల్గించే యత్నాలను, అరాచక చర్యలను నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తామని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడొక సభలోహెచ్చరించారు.

పంజాబు రాష్ట్రంలోనూ, ఇతర ప్రాంతాలలోనూ చెచ్చరిల్లుతున్న హింసా చర్యలను ప్రధాని ప్రస్తావించి, అంతఃకలహాలను అణచివేయటానికి అవసరమయిన ఎటి బలాన్ని వినియోగించవలసి కయినా వెనుకాడమని చెప్పారు.

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన, యుగోస్లావియా ప్రధానిస్థాంబోలిక్ గౌరవార్థం ఎర్రకోట వద్ద ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రధాని ప్రసంగిస్తూ "ఈ ఘటనలు నాకు తల వంపులు కల్గిస్తున్నవి" అని అన్నారు.

విదేశ అతిథి ముందు ఇటువంటి విషయాలు మాట్లాడవలసి వచ్చినందుకు సిగ్గుపడుతున్నానని, హింసాకాండ దేశంలోపెచ్చరిల్లి, అరాచక శక్తులు విజృంభించిన తరుణంలో విదేశీ అతిథుల్ని ఎలా సత్కరింతగలమని ప్రశ్నించారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు:

"ఈ ఘటనలు చూస్తుంటే హృదయం విచారభారంతో కృంగిపోతోంది. కాని జాతీయ సమైక్యతకోసం మన నాయకులు చేసిన కృషి వృధాపోదు. బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో,అళువులు దాసిన వేలాది భారత పుత్రుల త్యాగాల ఫలితం లేకుండాపోదు.

ఇటువంటి అరాచక చర్యలకు పాల్పడిన వారు భారతీయులు కారు. ఈ చర్యలకు పాల్పడుతున్నవారు తాము హిందువులమని అనుకుంటే, హిందూతత్వం వారికితెలియదని అనుకోవాలి.

శ్రీజిడ్.ఏ.అహమ్మద్

లక్నో, మార్చి 16

ఉత్తరప్రదేశ్ శాసనసభ నియోజక వర్గం నుండి రాజ్యసభకు విధాన సభలోని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జడ్. ఏ. అహమ్మద్ పోటీ చేస్తున్నారు.

ఈ రోజు మరి నాలుగు నామినేషన్లు వేశారు. ఈ రోజే నామినేషన్ల అఖరు రోజు. మొత్తం 14 మంది నామినేషన్లు వేశారు. సీట్లు మొత్తం 11.

నామినేషన్లు వేసిన 8 మంది కాంగ్రెసు అభ్యర్థులలో ప్రస్తుతం సభ్యుడు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ జి. యస్. పఠక్ గూడా వున్నారు. జనసంఘ్ ముగ్గురిని పోటీ చేయిస్తున్నది.

సభలు - సమావేశాలు

దక్షిణ నెల్లూరుజిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం తేదీ 20-3-66 సు॥ 2 గం॥ నుండి నెల్లూరులో జిల్లా యువజన సంఘ కార్యాలయములో జ

అమెరికా ప్రయోజనాలను కాపాడే దేశాలకే ఆర్థిక సహాయం : డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 17

అమెరికా ప్రయోజనాలను కాపాడడానికి సిద్ధపడే దేశాలకు మాత్రమే అమెరికా ఆర్థిక సహాయం లభిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ ప్రజాప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల ఉప సంఘంలో వివరించారు.

అమెరికా ఆర్థిక సహాయాన్ని ఆశించే దేశాలు స్వయంసహాయక ధోరణిని ప్రదర్శించాలని, అభివృద్ధి సాధనలో స్వశక్తిపై ఆధారపడతని దేశాలకు అమెరికా సహాయం చేయబోదని ఆయన అన్నారు.

దుస్సాహసిక విధానాలతో కాలం వ్యర్థం చేసే దేశాలకు అమెరికా సహాయం అందజేయబోదని ఆయన అన్నారు.

భారత పాకిస్తాన్‌లకు సైనిక సహాయం సమస్య

భారత పాకిస్తాన్ దేశాలకు సైనిక సహాయాన్ని తిరిగి ప్రారంభించే విషయమై యింకా ఎలాంటి నిర్ణయం జరగలేదని రస్క్ అన్నాడు.

భారత ఉత్తర సరిహద్దులలో చైనా సమస్య ఒకటే వుందని అలాగే ఇక్కడ దాహాటంగా చర్చించడానికి వీలులేని సమస్యలు కొన్ని పాకిస్తాన్‌లోకలవని డీన్‌రస్క్ పేర్కొన్నాడు.

"మనం లోగడ చేసిన సైనికసహాయంలో వారు (భారత - పాకిస్తాన్ దేశాలు) ఒకరిపై మరొకరు యుద్ధం చేసుకొన్నారు. మనంచేసే సైనిక సహాయాన్ని వారు (భారత - పాకిస్తాన్‌లో) పరస్పర కీచులాటలుగాక, చైనాపైన మాత్రమే వినియోగిస్తారన్న హామీ ఏమిటి?" అని వేసే హౌస్ విదేశాంగ మంత్రి రస్క్‌ను ప్రశ్నించారు.

ప్రతిపక్షాలపై నందా విసుర్లు

లోక్‌సభలో ముఖర్జీ నిరసన

న్యూఢిల్లీ, మార్చి 17

పానిపట్‌లో జరిగిన హరణ కాండ గురించి హోం మంత్రి లోక్ సభలో ప్రతిపక్షాలను పరోక్షంగా నిందించినందుకు (అక్కడ గడ్డుగుడు కాంగ్రెస్ వాదులు మరణించినట్లు శ్రీ నందా పేర్కొన్నారు.) కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ హిరేన్ ముఖర్జీ తీవ్రంగా అభ్యంతరం చెప్పారు.

శ్రీ నందా ప్రసంగ ధోరణిని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ యస్. జి. రంగనాథన్ నిరసించారు.

ప్రతిపక్షాలవారు తమ మాటలద్వారా, చేతలద్వారా పానిపట్‌లాంటి ఘటనలకు వత్తాసు యిచ్చారనడం పూర్తిగా అసంబద్ధమనీ, అన్యాయమయిన ఆరోపణ అనీ శ్రీ ముఖర్జీ అన్నారు.

ప్రతిపక్షాలు, తమపు(ప్రభుత్వానికి) వంత పాడాలని హోంమంత్రి ఆశిస్తున్నట్లున్నది. మేము ప్రజల పక్షాన నిలబడతామని హామీ యివ్వాలన్నట్లు ఆయన మాట్లాడుతున్నారు. అలాంటిది ఎన్నడూ జరగదు. బ్రిటిష్ వారి హయాంలోనూ అది జరగలేదు. ఇప్పుడూ జరగదు. అని ఆయన ఖండితంగా చెప్పాడు.

పానిపట్ ఘటనపై నేడు లోక్‌సభలో పెద్ద కలవరం బయలుదేరింది.

శాంతిభద్రతలను రాష్ట్రాలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

భిలాయ్‌లో నిర్మాణ కార్మికుల రిక్రూటింగు

ఉద్యోగవసతి కల్పించడానికి ఉక్కుమంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 17

భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణం పూర్తయిన అనంతరం నిరుద్యోగులయిన కార్మికులకు పుద్యోగవసరి చూపించడం సాధ్యంకాదని ఉక్కు మంత్రి శ్రీ టి. యస్. సింగ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

భిలాయ్ కర్మాగారంలో రిక్రూటింగు చేయబడిన కార్మికులు పనిలేకుండానే హోటళ్ల పట్టీలోనే వుండాలనే విషయంపై నిరాహార దీక్ష జరుపుతున్న సభ్యులలో చర్చలు జరపడానికి తాను సిద్ధంగా వున్నానని ఆయన తెలిపాడు. పనిలేకుండా కార్మికులకు వేతనాలివ్వడమంటే ప్రజా నిధులను దుర్వినియోగం పర్చడమేనని ఆయనఅన్నాడు.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీయుతులు పి. కె. కుమారన్, భూపేష్ గుప్తా వాల్ అటెన్షన్ నోటీసులను ఉక్కు డిప్యూటీమంత్రి శ్రీ సిసి. నెహీ సమాధానం చెబుతూ యీ సంవత్సరం మొదటిభాగం 6 వేల మంది కార్మికులు మిగులుపులారని తెలిపాడు. లంచంలో నిపుణులు 3 వేలమంది, నిపుణత లేనివారు 3 వేలమంది వున్నారని ఆయన అన్నాడు.

ఫతేసింగ్‌తో హుకుంసింగ్ భేటీ

లుధియానా, మార్చి 17

లోక్ సభ స్పీకర్ శ్రీ హుకుంసింగ్, పాటియాలా మహారాజా యీ రోజు ఆకాలీదళ్ నాయకులు సంత్ ఫతేసింగ్‌తో యిక్కడ సమావేశములు జరిపారు.

వ్యక్తిగత హోదాలో మాత్రమే తాను వచ్చానని ఫతేసింగ్ విలేకరులతో చెప్పారు.

అమెరికాతో ఎరువుల పరిశ్రమ ఒప్పందం

లోక్ సభలో ఆర్థిక మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 17

ఎరువుల పరిశ్రమ నిర్మాణంకోసం అమెరికాతో చేయబడుతున్న ఒప్పందం సరైనదే నంటూ బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధాన మిచ్చిన ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధరీ నేడు ఆత్మసమర్థన గావించుకొన్నారు.

హిందూస్థాన్ టెలిప్రింటర్ల ఉత్పత్తి పెంపుదల

మద్రాసు, మార్చి 17

1970-71 నాటికి రోజుకు రెండు షిఫ్టుల్లో హిందూస్థాన్ టెలిప్రింటర్ల పుత్పత్తి 8,500 యూనిట్లకు పెరుగుతుందని, దీనికిగాను వ్యయం రు. 1.58 కోట్లవుతుందని తెలియవచ్చింది.

ఈ ఫ్యాక్టరీ మొదటిసలో సంవత్సరానికి 1,300 టెలిప్రింటర్లను పుత్పత్తి చేసింది. ప్రస్తుతం2700యూనిట్లనుపుత్పత్తిచేస్తున్నది. 1965 లో ఏప్రియల్, నవంబరు నెలలమధ్య 1,640 యూనిట్లను పుత్పత్తిచేసి ఆరువందల మందికి పుద్యోగ వసతి కల్పించింది.

పాదరక్షా ప్రహారాలు

మధ్యప్రదేశ్ శాసనసభలో

భోపాల్, మార్చి 17

మధ్యప్రదేశ్ శాసనసభ యీ రోజు ఉదయం పెద్ద గల్లంతు మధ్య వాయిదా పడింది.

జనసంఘ్ సభ్యుడు బిరాయన విసిరిన పాదరక్ష డిప్యూటీ స్పీకర్ శ్రీ వాత్సవాకు తగలడంతో ఆయన సభను నిలిపివేశారు.

రాష్ట్ర శాసనసభలో నేటికి మూడు రోజులబట్టీ యిదేవిధంగా గొడవలు జరుగుతున్నవి. స్పీకర్ జనసంఘానికి చెందినఆరుగురుసభ్యులను ఒలవంతాన బయటకు పంపివేశారు. ఆ తదుపరి కొద్దిసేపటికి సభ తెరిగి ప్రారంభమైంది.

నిన్న, మొన్న సభలో అల్లరిచేశారనిచెప్పి స్పీకర్ శ్రీ కిరోదిలాల్ (జనసంఘ్) బయటకు వెళ్ళిపొమ్మనడంతో నేటి గందరగోళం మొదలైంది.

నైజీరియా నియంత బెదిరింపు

ఘనా తిరుగుబాటు దార్లపై తగ వాలనీయడట

లాగోస్, మార్చి 13

ఘనా అంతరంగిక వ్యవహారాలలో ఇతర ఆఫ్రికన్‌రాజ్యాలు జోక్యం కల్పించకూడదు లేదా పరిణామాలు ఏర్పడగలవని బెదిరిస్తూ నైజీరియా సైనిక నియంత జనరల్ గాన్సన్ ఇరోన్సి గతరాత్రి ఒక ప్రకటనచేశారు.

ఘనా అధ్యక్షులు డాక్టరు. క్వామేన్‌క్రుమా తరఫున ఘనాలో సైనిక తిరుగుబాటు అణచడానికి గినీసైన్యాలు ఘనాలోకి ప్రవేశించగలవన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ అయన ఈ ప్రకటన చేశారు.

ఘనా అంతరంగికవ్యవహారాలలోజోక్యం కల్పించుకొంటే, తాము సహించబోమని ఆయన హెచ్చరించాడు.

అమెరికాలో ద్రవ్యోల్బణం

వాషింగ్టన్, మార్చి 18

గత నెలలో అమెరికాలో టోకు ధరల సూచీలో గణనీయమైన పెరుగుదల వ్యక్తమైనట్లు అధికారరీత్యా ప్రకటించారు.

అమెరికాలో ద్రవ్యోల్బణం ప్రమాదకరంగా పెరుగుతున్నదనడానికి ఇదొక సూచనగా అనేకమంది అమెరికన్ ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

వీళ్ళిచ్చిన డాస్సన్‌ప్రభుత్వంపాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

పంజాబులో శాంతి భద్రతలు

లోక్ సభలో ప్రధానిహామీ

న్యూఢిల్లీ, మార్చి 17

పంజాబు పరిస్థితియెడల ప్రభుత్వం బాలాగ్రత్తగా వుంటుందని, పరిస్థితిని అదుపులో పెట్టడానికి సాధ్యమయిన చర్యలన్నీ తీసుకోబడతాయని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

పానిపట్‌లో గుగ్గుడు కాంగ్రెసు వ్యక్తులను సజీవ దహనంచేసిన విషయంపై హోంమంత్రి శ్రీ నందా సభలో ఒకప్రకటన చేసిన అనంతరం యీ హామీ యిచ్చారు.

దేశంలో హింసాపిధానం రోజురోజుకి ప్రబలుతున్నదనీ, దీనిని అపవిధ తక్షణ కర్తవ్యమనీ, అయితే అన్ని పార్టీల సహకారముంటేనే యిది సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

స్వాతంత్ర్యానికి ముందు,తదుపరి ప్రస్తుత సంఘటనలకు దారితీస్తున్న ఒక సిద్ధాంతం చేయ విధంగా విస్తరిస్తున్నదీ ఆమె తెలిపారు. చిన్నచిన్నగా విషమీశాలు నాటుకుంటున్నాయని వీటికివ్యతిరేకంగా పోరాడాలని ఆమెఅన్నారు ఈ విష బీజాలను నాటడం వలన విచ్ఛిన్నకర ధోరణులు వ్యాపిస్తున్నాయి, ఈ రకమైన విధానాన్ని సహరోసు, బయట ఖండించాలని ఆమె అన్నారు.

ఒక సభ్యుడు పంజాబులో జరిగినసంఘటనన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించవలసివుంటుందని ఆరోపించాడు. అది వాస్తవంగాదు. ప్రభుత్వం తీసుకున్న చర్య అసమగ్రంగా వుండివుండవచ్చునని, దేనైనప్పటికీ పరిస్థితి ప్రభుత్వ ఆధీనంలో వుందని ఆమె అన్నారు.

పానిపట్‌లో జరిగిన ఘటనలకు ఆమె విచారాన్ని వ్యక్తంచేస్తూ, మృతిచెందినవారికి సంతాపం తెలిపారు

పానిపట్‌లో సజీవదహనం చేయబడిన వారిలో క్రాంతి కుమార్, భగవత్సింగు అనువారుకు అనీ ఆమె తెలిపారు.

లూధియానాలో కాల్పులు

లూధియానా, మార్చి 17

లూధియానా చౌరా బజారులో పంజాబీ సుబా వ్యతిరేక ప్రదర్శనలను చెదర గొట్టడానికి రెండుసార్లు కాల్పులు జరిపారని తెలియ వచ్చింది.

కొంతమంది దుండగులు పాత్ర సామానులు అంగడిని లూటీ చేశారని, ఆ సందర్భంలో వారిని పోలీసులు అక్కడ నుంచి వెళ్ళగొట్టడానికి ప్రయత్నించగా, వారు పోలీసులపై రాళ్ళు, సోడాబుడ్లు విసిరారని పోలీసు వర్గాల వలన తెలియ వచ్చింది.

దుకాణాల దహనకాండ

కొనసాగింపు

పంజాబీసుబా వ్యతిరేకప్రదర్శకులుగతరాత్రి లూధియానాలో అనేక దుకాణాలకు నిప్పంటించడం మూలంగా 5 దుకాణాలు పూర్తిగా ధ్వంస మయ్యాయని,అనేక దుకాణాలు పాక్షికంగా నష్టపోయాయని తెలుస్తున్నది.

పంజాబీ సుబా యేర్పాటుకు నిరసనగా స్ట్రాక్టరీలు మూయవలసిందిగా అనేక మంది పారిశ్రామిక వేత్తలను దెబరిస్తూ పంజాబీ సుబా వ్యతిరేక ప్రదర్శనలు సైక్లోస్టైలు పుత్తరాలు పంపించారని తెలియవచ్చింది.

అనేక మంది దుకాణ యజమానులు తమ వస్తువులను కాపాడుకొనేందుకు భద్రతా స్థలాలకు చేరవేసుకుంటున్నారని తెలియవచ్చింది.

ఉరేగింపు జరుపుతున్న పంజాబీ సుబా వ్యతిరేక ప్రదర్శకులపై పోలీసులు తమ బలాన్ని ప్రదర్శించిన కారణంగా కొంత మంది గాయపడ్డారని గతరాత్రి అనధికారంగా తెలియవచ్చింది.

పంజాబీసుబా వ్యతిరేక ప్రదర్శకులను చెదరగొట్టడానికి నేడు పోలీసులు 17 రౌండ్ల కాల్పులు జరిపారనీ, కొంతమంది దుండగులు యిత్తడి షాపును లూటీ చేశారనీ తాజాగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

కర్ఫ్యూ విధింపు

చౌరా బజార్, గిర్జాబజార్ ప్రాంతంలో మేజిస్ట్రేటు 48 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

కర్ఫ్యూ ప్రాంతంలో యెవరైనా తిరుగుతుంటే కాల్చమని బాధితేడిస్టేటుపుత్తర్వు జారీచేశారు.

భారత్‌కు ఆహార సప్లయికి జపాను నిర్ణయం

ప్రధాని హర్షం

టోక్యో, మార్చి 17

భారత దేశానికి ఆహార ధాన్యాలను, రసాయనిక ఎరువులను సప్లయిచేయాలని జపాను ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణయాన్ని భారత ప్రధాని శ్రీమతి ఇందిర ఒక సందేశంలో తన హర్షాన్ని వ్యక్తంచేశారు.

జపాను ప్రభుత్వం తీసుకున్న యీ చర్య పుభయదేశాల మైత్రిని సంఘటిత పర్చడానికి దోహదం చేస్తుందని ఆ సందేశంలో ఆమె పేర్కొన్నారు.

'నాటో' నిర్మూలన ఐతే వార్సా ఒప్పందం రద్దు

పారిస్‌లో సోవియట్ రాయబారి ప్రకటన

పారిస్, మార్చి 17

ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి నిర్మూలనతో వార్సాసంధిరాజ్యాల సంస్థ రద్దు కాగలదని పారిస్‌లో సోవియట్ రాయబారి వలేరియన్ జోరిన్ నేడు ప్రకటించారు.

వచ్చే జూన్‌లో ఫ్రెంచి అధ్యక్షులు డిగాల్ మాస్కోను సందర్శించు సన్నాందువల్ల, జర్మన్ సమస్య, తత్సంబంధమైన ఇతర సమస్యలపైన పరస్పర అవగాహనకు అవకాశమేర్పడగలదని ఆయన అన్నారు.

యూరప్‌లో ఉద్రిక్తతను తగ్గించి, అనేక ఒప్పందాలు కుదరడానికి ఫ్రాన్స్ సోవియట్ యూనియన్ దేశాలు చేయ గల్గింది చాలా వున్నదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలు అందకుండా చేసినప్పుడే యూరప్ భద్రత సాధ్యమని ఆయన వక్కాణించారు.

నాటో రాజ్యాల మంతనాలు

ఫ్రాన్సు మినహాయించి ఉత్తర అట్లాంటిక్ కూటమిలోని మిగతా రాజ్యాల ప్రతినిధులు నేడిక్కడ 3 గంటలపాటు మంతనాలు సాగించారు.

నాటో నుంచి తప్పుకోవడానికి ఫ్రాన్స్ చేసిన నిర్ణయం గురించి వారు చర్చించారు. అయితే, వారి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు కనుకనే, సమావేశసంతరం వెలువడ వలసిన అధికార ప్రకటన వెలువడలేదు.

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యను కొట్టిన సూపర్వెంట్‌పై చర్య

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, మార్చి 18

యస్. యస్. పి. కార్యకర్త శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యను గుంటూరు సబ్ జైలులో కొట్టినందుకు జైల్ సూపరింటెండెంట్‌పైన, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్‌పైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం వైద్యశాఖ డైరెక్టర్‌ను కోరింది.

జైళ్ళశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ విషయాన్ని నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యఅడిగినప్రశ్నలకు మంత్రి జవాబుచెప్తూ, చర్యలు తీసుకునే విషయమై మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, జైళ్ళ యిన్‌స్పెక్టర్ జనరల్‌లో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని తెలిపారు.

సబ్ - జైల్‌కు చెందిన మిగతా సిబ్బందిపై తగువర్యలు తీసుకొని పరిస్థితిని చక్కదిద్దవలసిందిగా జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను ఆదేశించామన్నారు.

ఈ ఘటనకు కారకులయిన వారిపై దర్యాప్తు ప్రారంభమయిందని, 2 నెలల్లో తుది చర్యలు పూర్తిఅవుతాయని యిన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారని అన్నారు.

తూర్పు పాక్‌లో 5 వేల మంది ప్రజల నిరసన ప్రదర్శన

ఢాకా, మార్చి 17

ఢాకాకు సమీపంగా బ్రాహ్మణబారియా నగరంలో పోలీసు కాల్పులకు నిరసనగా సభ చేసుకుని ప్రజలు శాంతియుతంగా నగర వీధులనుండి ఉరేగింపు జరుపుతూ పోలీసుల దర్యాప్తు ఖండిస్తూఢాయిర్బాబజార్‌లో నినాదాలిచ్చారని యిక్కడకు చేరిన వార్తలద్వారా తెలుస్తున్నది. ఢాయిర్బాబజార్‌లోవున్న పాఠశాల విద్యార్థులు నేడు సమ్మె చేశారని గూడా తెలుస్తున్నది.

నిన్న జరిగిన సంఘటనలో ఒకరు చనిపోగా, ఏడుగురు గాయపడిన విషయం పాఠకులకు విదితమే. ఈ నగరానికి యింకా పోలీసులను తరలించారు.

శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, భోజనమే లేనివానికి క్యాంటీన్ ఎందుకు అని ప్రశ్నించారు.

ఈ వ్యవహారం చూస్తే 'మింగమెతుకు లేకపోయినా మీసాలకు సంపెంగనూనె' అన్నట్లుపుంది అన్నారు.

ఇలాచబ్బు దండుగచేయకపోతే, ఆర్. టి. సి. కార్మికులకు బోనస్ ఇవ్వరాదా అన్నారు.

మంత్రివర్గంలో ఖాళీస్థానాలు, పెట్టుబడిదారులు లిక్విడేషన్‌కొని ఉన్నందున ప్రభుత్వం ఆ వర్గాల ప్రయోజనాలనుస్థిరపరచేస్తున్నదే గాని,కార్మికులసంక్షేమంకోసం పనిచేయలేక పోతున్నదని, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్నదని శ్రీ పిల్లలమర్రి విమర్శించారు.

తెలంగాణాలో కార్మిక సంఘాల్లో రౌడీయిజాన్ని దౌర్జన్య చర్యలను,హింసాకాండను పెంచుతున్నారని విమర్శించారు. ఈ రౌడీయిజం పెరిగ్గంగా బిర్లా సంస్థల్లో ప్రబలంగా ఉన్న దన్నారు.

అక్కడ జీతాలు తక్కువ. లాభాలు ఎక్కువ. అందువల్ల కార్మికుల దక్కతను దెబ్బతీసేందుకు బిర్లా మేనేజిమెంటు, వారి అనుయాయులు రౌడీ చర్యలకు పాల్పడుతున్నారని ఆయన చెప్పారు.

ఇటీవల శ్రీ సత్యనారాయణరెడ్డి ఇంటిమీదా, మరికొందరు కార్మిక నాయకులమీదా రౌడీలు దాడిచేసిన ఘటనలను శ్రీ పిల్లలమర్రి ప్రస్తావించారు.

ఈ సందర్భంలో శ్రీ జి. సంజీవరెడ్డి జోక్యంకల్పించుకొని శ్రీ సత్యనారాయణరెడ్డి మీద ఐ. యన్. టి. యు. సి కార్మికులను తన ఇంటిలోపెట్టి, వారిని తమ వైపు త్రిప్పుకో యత్నించి విఫలులై పోలీసులకు తన ఇంటిపై దాడి జరుగుతున్నట్లు ఫోన్ చేశారని ఆరోపించారు.

శ్రీ పిల్లలమర్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆ ఫ్యాక్టరీలో 1300 మంది ఎ.ఐ.టి.యు.సి కి చెందిన వారుండగా 13 గురు మాత్రమే. ఐ.యన్.టి.యు.సి. కి చెందినవారున్నారని తెల్పుతూ. ఆ ముగ్గురి కోసమే శ్రీ సత్యనారాయణరెడ్డిగారు ప్రయత్నించవలసి వచ్చిందా? అని ప్రశ్నించారు.

గత సంవత్సరం కార్మికనాయకులు శ్రీ మహేంద్రపై దౌర్జన్యం జరపటం మొదలుకొని యిప్పటివరకు కార్మిక నాయకులపై జరుగుతున్న దౌర్జన్యాలు జరుగుతూనే వున్నాయన్నారు

ఐ. యన్. టి. యు. సి. బలంగా వున్న బోట్ల దౌర్జన్యాలు జరుగకపోవటం ఎ. ఐ. టి. యు. సి. బలంగా వున్నచోట్ల ఉనికి దోచుకునంతో దౌర్జన్యాలు సాగటం జరుగుచుండటంచూస్తే, ఐ. యన్. టి. యు. సి. నాయకులు కనీసో కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నంచేస్తూ సల్పుతున్న దౌర్జన్యకాండ సంగతి ఒకింతతడబాటుకున్నదని అన్నారు.

కార్మిక సంఘాలు కార్మికుల దాగుడోసం ఏర్పడ్డాయి. కాని కార్మికఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకుకాదు. కనుక ఐ.యన్.టి.యు.సి నాయకులు కార్మికుల దాగుడోసం కృషికల్పటంలో పోటీపడటానికి సంసిద్ధమైనట్లేమంచిదే. ఇందుకు ఎ. ఐ. టి. యు. సి నిస్సంగుపుంది అని ఆయన అన్నారు.

ఆల్వేస్. తుంగభద్ర ఇండస్ట్రీస్ మొదలైన బిర్లా పారిశ్రామిక సంస్థలలో కార్మికులను పెంపకరిగా కార్మికులున్నారు తప్పితే పర్మనెంటు చేయటంలేదు. కార్మికబట్టి ప్రకారం ఇవ్వవలసివున్న సౌకర్యాలను ఎగవేసేందుకు వారు అలా చేస్తున్నారు.

బిర్లా సంస్థలు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వంటి ఉన్నతాధికారులను పెద్దమొత్తాలు డబ్బు ఖర్చుపెట్టినట్లు కొన్ని రికార్డులు తెల్పుతున్నాయి. అధికారులను అవినీతి పరులుగా చేసేందుకు యత్నిస్తున్నారని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

గుంతకల్లు-చీరాల సహకార చేనేత మిల్లులో నష్టం వస్తుందంటున్నారు. ఈ మిల్లులు ప్రగడ కోటయ్యగారి స్వంత ఆస్తులుగా పరిగణింపబడుతున్నాయి. అలా జరుగుతుంటే నష్టాలు రాక లాభాలెలా వస్తాయన్నాడు.

ఇక రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యులుగా వున్న పుచ్చపల్లిరామారావు చక్కెర మిల్లులో అన్యాయాలు, అక్రమాలు అంతేలేవు. అక్కడ పని చేసే కార్మికుల సంవరిని శిక్షణ పొందుతున్నవారుగానే పేర్కొంటున్నారు.

హుదెల్ రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీలో షేర్‌హోల్డు సిద్ధయాలను సైతం అమలు జరుపని విచారకర పరిస్థితిని శ్రీ పిల్లలమర్రి ప్రస్తావించారు.

బీడీ కార్మికులకు కనిష్ట వేతన నిర్ణాయక సంఘాన్ని నెలకొల్పనందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీ పై సంప్రతింపులు

రాజ్యసభలో శ్రీ ఓ. వి. అలగేశన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

మద్రాసులో, అమెరికా ఇంటర్నేషనల్ ఆయిల్ కంపెనీ సహకారంతో యేర్పాటు చేసే ఫ్యాక్టరీ మినహాయించి ఎరువుల పరిశ్రమలో విదేశ సంస్థలకు భాగస్వామ్యం యివ్వాలన్న విషయంపై సంప్రదింపులు యింకా పూర్తికాలేదని కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు రాజ్యసభలో చెప్పారు. ఎరువుల పరిశ్రమలో విదేశీ సంస్థలకు భాగస్వామ్యం యిచ్చే విషయంలో ప్రభుత్వం ఉదారమైన షరతులను పెడుతున్నదని భావించడంతప్పని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన దేశ శ్రేయస్సుకు విరుద్ధంగా, ఆహార ఉత్పత్తికి విరుద్ధంగా చేయడి జరగదని అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ భూపేష్ గుప్తా శ్రీ సుబ్రాల్ శ్రీ లద్దన్ అలోరా ప్రభుత్వ ఎరువుల విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం ఎరువుల విధానాన్ని పునఃపరిశీలించుచున్నదని కొన్ని వర్గాలనుండి వార్తలు వస్తున్నాయని, అది యెంతవరకునిజం అని వారు అడిగారు.

ప్రస్తుత విధానం దేశాన్ని ప్రమాదానికి గురిచేస్తున్నదన్న భయం అక్కరలేదని శ్రీ అలగేశన్ అన్నారు.

ధరలు నిర్ణయించడం, పంపిణీని ఏర్పాటు చేసుకోవడానికై ప్రయివేటు పెట్టుబడిదారులకిచ్చిన స్వేచ్ఛను గురించి ప్రశ్నించగా శ్రీ అలగేశన్ ప్రయివేటురంగంలో ఎలాంటి ధరలైనా నిర్ణయించడానికి హక్కు వుందని చెప్పడం పొరపాటుఅయిన అన్నారు.

వివిధ సంస్థలలో ఎరువుల పరిశ్రమపై సంప్రదింపులు జరిపిన విషయ అసమగ్రతాన్ని సభ ముందుంచవలచామని ఆయన అన్నారు.

నూనెగుడ్డి కర్మాగారానికి అనుబంధంగా మద్రాసులో యీ ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుందనీ, అయితే సంప్రదింపులు ముగింపుపథకు రాలేకపోయాయని అన్నారు.

పి. సి. సేన్‌తో వామపక్ష ఐక్యసంఘటన చర్చలు

ఒప్పందం కుదరగలదని ముఖ్యమంత్రి ఆశాభావం

కలకత్తా, మార్చి 18

బెంగాల్ రాష్ట్రంలో మామూలు పరిస్థితులను నెలకొల్పేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించేందుకై శ్రీ జ్యోతిబాసు నాయకత్వాన, వామపక్ష ఐక్యసంఘటన ప్రతినిధివర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కల్సుకొని చర్చలు జరిపింది.

ఈ చర్చలు 2 గంటలపాటు జరిగాయి. చర్చల వివరాలను గురించి ఉభయపక్షాలు వెల్లడించలేదు.

సమావేశానంతరంముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ పత్రికావిలేకరులతో హడ్లాడుతూ "ఏదో ఒక విధమైన అంగీకారానికి రాగలమని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

ముఖ్యమంత్రిని కల్సుకొన్న వామపక్ష ఐక్యసంఘటన ప్రతినిధివర్గంలో 10 మంది సభ్యులు ఉన్నారు.

ఈ చర్చలలో పి. యస్. పి., ఫార్వర్డ్ బ్లాకు పాల్గొనటంలేదు.

చర్చలు తిరిగి నేటి సాయంత్రం వరకు కొనసాగుతాయి.

ముఖ్యమంత్రికి, ప్రతిపక్షాలకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన అనంతరం ఈ సమావేశం ఏర్పాటుచేయబడింది. వామపక్షాలలో చర్చలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెలారంభంలో నిరాకరించిన విషయం పాఠకులకు విదితమే.

నేటి చర్చలు రాజకీయ ఖైదీల విడుదల, నియ్యం రేషను కోటాలో పెట్టిన కోతను పునఃపరిశీలించడం, రేషను అమల్లో వున్న ప్రాంతాలకు ధాన్యాన్ని, కిరసనాయిలును సక్రమంగా సరఫరా చేయటం వంటి వామపక్ష ఐక్యసంఘటన కోర్కెలపై ప్రధానంగా కేంద్రీకరించబడ్డాయి.

ఈ సమావేశానికి పలువురు మంత్రులు, కాంగ్రెసు శాసనసభా పార్టీ నేతలు కొందరు కూడా హాజరయ్యారు.

పంజాబీ సుబాపై నివేదిక

(1 వ పేజీ తరువాయి)

కమిటీ పేర్కొన్నది. జింద్, నాభా తాలూకాలనూ, రూపార్, మోరిందా (షెడ్యూల్ పరిధి స్టేటు) ప్రాంతాల మినహా సంగ్రూర్ జిల్లానూ, అంబాలా జిల్లాలోని చండీగఢ్ శాసనసభ నియోజకవర్గాన్నీ యీప్రాంతంలో కలిపి వేయాలని సూచించింది.

పంజాబ్ హిందీ మండలంలోని కొంత ప్రాంతాలుహిమాచలప్రదేశ్‌తోభౌగోళికంగానూ సాంస్కృతికంగానూ సాన్నిహిత్యం కలిగి వున్నవి. అందుకని వాటిని హిమాచల ప్రదేశ్‌లో లీనం చేయాలనీ, మిగతా హిందీ ప్రాంతాన్ని హరియానా రాష్ట్రంగా యేర్పరచాలని కమిటీ సూచించింది.

ఈ ప్రాంతాల విషయంలో సరిహద్దు సర్దుబాట్లుయేమైనా అవసరమైతే, వాటిగురించి హరియానా రిక్వేస్టుచేయడంతో పాటుగా ఒక నివేదిక కమిటీని యేర్పాటుచేయాలనికూడా కమిటీ సూచించింది.

అమెరికన్లచే సైగాన్ సైనికుల కాల్చివేత

వాషింగ్టన్, మార్చి 17

గత వారం, లావోస్ సరిహద్దు ప్రాంతంలో, అసూపు స్థావరాన్ని ఖాళీ చేసి పోతున్న హెలికాప్టర్లను ఎక్కడానికి ప్రయత్నించిన సైగాన్ సైనికులు ఎముగురని అమెరికా దళాలు కాల్చివేసినట్లు నేడిక్కడ ప్రకటించారు.

ఈ ఏడుగురు సైనికులు తమను గూడా హెలికాప్టర్లలో అక్కడనుండి వేరేచోటకు చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ హెలికాప్టర్లను యెక్కడానికి ప్రయత్నించారనిగూడా ప్రకటించారు.

మార్చి 10 న గాయపడిన వారిని ఆ స్థావరాన్నుండి హెలికాప్టర్లు తరలించాయి. వియత్నాంగ్ దళాలు దాటికి తట్టుకోలేక యీ స్థావరాన్ని ఖాళీ చేయవలసివచ్చింది. తర్వాత వియత్నాంగ్ దళాలు యీ స్థావరాన్ని స్వాధీనం చేసుకున్నాయి.

కమ్యూనిస్టుల సభపై కాంగ్రెసు ముఠాదాడి

హైద్రాబాద్, మార్చి 17

మెదక్ జిల్లా నర్సాపురం తాలూకా పెద్ద గొట్టుముక్కుల గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభపై కాంగ్రెస్‌లో శ్రీ జగన్నాథరావు మూఠా దెసిన రౌడీలు రామచంద్రారెడ్డి నాయకత్వాన దాడిజరిపి కార్యకర్తల్ని దెబ్బలు కొట్టారు.

పార్టీ కార్యకర్త

"పెట్టుబడిదారీ వర్గపు కార్యనిర్వాహక వర్గం వలె నేటి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది"

కార్మిక శాఖా పద్దుపై ప్రసంగిస్తూ శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిశిత విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 18

"ఆదర్శ యజమానిగా ఉండవలసిన ప్రభుత్వమే కార్మికచట్టాలను అమలుజరపటంలేదు. ప్రభుత్వ సంస్థవున ఆర్.టి.సి.లో కార్మికులకు బోనస్ ఇవ్వటంలేదు. యజమానుల లాభాలను పెంచటానికి మాత్రం కంట్రోళ్ళను రద్దుచేస్తున్నది. ప్రైవేటు యజమానులు బాహాటంగా ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తున్నా ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నది.

పెట్టుబడిదారీవర్గానికి కార్య నిర్వాహక వర్గంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది తప్ప మరొకటికాదు; అని నేడు ప్రదేశ్ శాసనసభలో కార్మిక శాఖా పద్దుపై ప్రసంగిస్తూ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిశితంగా విమర్శించారు.

నేడు ప్రశ్నోత్తరాల అనంతరం ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ కార్మికశాఖ పద్దులను చర్చకు తీసుకుంది.

శ్రీ కనపర్తి నాగయ్య ప్రతిపక్షంతరపున చర్చ ప్రారంభించారు. (వీరివుపన్యాసాన్ని ఇంతకు పూర్వమే ఇచ్చాము.)

శ్రీ జి. సంజీవరెడ్డి (కాంగ్రెసు): మద్రాసు రాష్ట్రంలోకన్న ఎక్కువ వాహనాలుండినప్పటికీ ఆదాయం అక్కడకన్నా తక్కువ రావడం విచారం. ఆర్. టి. సి. నిర్వహణ అసంతృప్తికరంగా వుంది. పుద్యోగులకు భద్రతలేదు. అటు ఉద్యోగులుగాని, యిటు ష్యాసెంజర్లుగాని తృప్తిగాలేదు. దుకాణాల చట్టం ప్యాసులవటం అభినందనీయం. త్రైపాక్షిక కమిటీల సలహాలను ధిక్కరించి వేలాది కార్మికులను రిట్రెంచి చేస్తున్నారు. కరెంటు లేదనే సాకుతో యిని సాగుతున్నవి.

లాభసాటిగా లేని సంస్థలలో రిట్రెంచిమెంటు జరిగినా కనీస భృతిఇచ్చేట్లుప్రభుత్వం చూడాలి.

యన్. జీ. వోలు కార్మికులు అదనపుభత్యానికై జరిపే ఆందోళనను బి. యన్. టి. యు.సి. బలపరుస్తుంది కేంద్రం యిచ్చినా, యివ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఏ పద్దు నుంచైనా దానిని సర్దుబాటు చేయాలి.

1954 లో కార్మిక స్థాయిలో సంఘపు సలహా-జీవనవ్యయ సూచికతో కరువుభత్యం జతపరచమని-యింతవరకు మన రాష్ట్రంలో అమలు జరపలేదు.

బోనస్ చట్టం అమలు సంతృప్తికరంగా లేదు. విపరీత లాభాలు గడిస్తున్న ఇండియల్ టుబాకో. నేవనల్ టుబాకో కంపెనీలకు బోనస్ యివ్వగల శక్తి లేదనే నెపంతో మినహాయింపు యివ్వడం ఘోరం.

రాష్ట్ర ప్రభుత్వం తన యాజమాన్యానా నిర్వహింపదే సంస్థలలో బోనస్‌యివ్వలేదు.

కాంట్రాక్టు లేబర్ రద్దుకమిటీ నియమింపబడి 4 సంవత్సరాలైనా రిపోర్టు ప్రకటింపబడలేదు.

కార్మికులకు చెందిన మౌలికమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదు.

బీడి కార్మికుల కనీస వేతనాల కమిటి నిర్ణయాలకు సంబంధించిన జి. వో.హైకోర్టు తీర్పువల్ల రద్దు అయితే ప్రభుత్వం వూరుకుంది.

ఈ కార్మికశాఖ ఎందుకూ కొరగానిది, దానిని రద్దుచేసి ఆ డబ్బు యన్. జీ. వోలకు యివ్వటం మంచిది.

కార్మిక శాఖకు కార్మిక చట్టాల వివరాలు తెలియవు. గ్రూపు పద్దతిన నడుస్తుంది. సాలార్‌జంగ్ మ్యూజియం కార్మికసంఘం రిజిస్ట్రేషన్‌ను అధికారం లేకపోయినా కమిషనర్‌గారు రద్దుచేశారు. ఇది ఆ సంస్థ అధ్యక్షులుగావున్న వ్యక్తికి ప్రధాన కార్యదర్శికి ఈ కార్మికసంఘం వుండటం యిష్టంలేనందున జరిగింది.

శ్రీ జి. సి. కొండయ్య (కాం) ప్రభుత్వం చట్టాలు చేస్తూంది. కాని, వానిని అమలు జరిపేశక్తిలేదు. బోనసు చట్టాన్ని పెద్ద వ్యాపార సంస్థలు అమలు జరపక వ్యవధి కోరుతే ప్రభుత్వం ఎందుకు ఒప్పుకోవాలి. అదేవిధంగా రెండోవేపునుంచి కార్మికవర్గం కోరడంలో ఆశ్చర్యంలేదు. ప్రభుత్వం తన చట్టాలను అమలు జరపగలిగితే 80 శాతం కార్మిక తగాదా లుండవు.ప్రభుత్వం అంగీకరించిన నిర్ణయాలనే అమలు జరపడానికి ఏండ్లు పడుతూంది. ఎందుకిలా జరుగుతూంది.

వేయిరూపాయల పుద్యోగికి కరువుభత్యం నూరు రూపాయి లివ్వవలసి వచ్చేటప్పుడు 1.2 నూర్లు జీతాల పుద్యోగులకు అయిదు,పదేఏలా పాలుతుందనుకొంటున్నారు, ఎన్. జి. వో. లు వగైరా తక్కువ జీతాలవారికి సౌకర్యాలు కలిగించాలి. పెద్ద ఉద్యోగులకిచ్చే జీతాలకూ. సౌకర్యాలకు పరిమితి, కోరా పెట్టండి. ఆదాయాలను దగ్గరదగ్గరకు తేవాలి.

కార్మికులకు ఆహార పదార్థాలను పరిశ్రమల యజమానులు అందచేసేటట్టు చేయాలి.

శ్రీ సి. డి. నాయుడు (స్వతంత్ర) ప్రజాశాక పేరుతో ప్రజాధనాన్ని దుర్వ్యయంచేస్తున్నారు. వందల కోట్లు విదేశాలనుంచి సాయం రూపంలోనూ రుణం రూపంలోనూ తెస్తున్నారు. దానిలో కార్మికుల, సాధారణ ప్రజల సౌకర్యాలకోసం, ఇళ్లకోసం ఇస్తున్నారు.? ఎం. ఎల్. ఏ. లకు వరలు పెరిగాయని జీతాలు పెంచారు. భత్యాలు పెంచారు. పుద్యోగులు కోరితే ఎందుకివ్వరు? లేబరు చట్టాలు, లేబరు పుద్యోగులు యజమానులకే సాయపడతారు. కార్మికులకు సాయపడే భాగాలను ప్రభుత్వం అమలుజరపదు.

శ్రీ అంజయ్య (కాం) ప్రభుత్వ ఫ్యాక్టరీలలో డైరెక్టర్లుగా వున్న పెద్ద ఆఫీసర్లు కార్మిక తగాదాలలో లేబర్ ఆఫీసర్ల ప్రయత్నాలకు తోడ్పడడంలేదు. ప్రైవేట్ యజమానుల విషయంలో అనుసరిస్తున్న విధానాన్నే వీరివిషయంలో అనుసరించాలి, లేఆఫ్ చేసి పుత్పత్తిని నష్టపరచే యజమానుల ఫ్యాక్టరీలుస్వాధీనంచేసుకోవాలి? త్రిపక్ష నిర్ణయాలను అమలుజరపని యజమానులను దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు చేయాలి. యజమానులను నిర్బంధ మధ్యవర్తిత్వానికి అంగీకరింపచేయాలి. వారు చట్టలోపాలు నువయోగించుకొని కార్మికులను స్తు బాధిన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలను అమలుపరచేందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పరచాలి. ఒకఫ్యాక్టరీలోఒక యూనియన్‌ను గుర్తించాలి.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు, (కాం) వాహనాలపై పన్ను రూపేణా ఆదాయం 8 కోట్లు వుండే ఈ శాఖ నిబ్బంది వ్యయం కేవలం 2.1 శాతం మాత్రమే. బ్రేకు ఇన్‌స్పెక్టర్లకి జీతాలు పెంచి ఉత్సాహం కలిగిస్తే రోడ్లు ప్రమాదాలు నివారించవచ్చు. కలరా మొదలగు వ్యాధులవలన సంభవించే మరణాలు తగ్గినా రోడ్లు ప్రమాదాల వలన మరణాల సంఖ్య ఎక్కువగా ఉంది.

శ్రీశైలం దేవస్థానంబస్సులను గుంటూరు నుండి విజయవాడ వరకు నడిచేట్లు చూడాలి.

రోడ్డురవాణా సంస్థకు లాభం వస్తుండటం అభినందనీయం. విజయవాడలో ఆర్.టి.సి. కార్మికులకి క్యాంటిన్, డిస్పెన్సరీ నిర్వహిస్తున్నారు.

కేంద్ర జాతీయ రహదారులమీద 9 టన్నులు లోడ్ వాహనాలకు, రాష్ట్ర రహదారులమీద 6 టన్నులకి పరిమితి విధించాలి.

వాహనాలపై పన్నువల్ల వచ్చే ఆదాయం రోడ్ల అభివృద్ధికి వినియోగించాలి. ఎన్. జి. వోల ప్రతినిధులూ, ప్రభుత్వ ప్రతినిధులూ ధరల పెరుగుదల వలన కలిగే అవ్యవస్థను శాశ్వతంగా పరిష్కరించేటందుకు ప్రయత్నించాలి.

శ్రీ డి. సీతారామయ్య (ఇండిపెండెంటు) ఆర్. టి. సి. నిర్వహణ చాలా లోపభూయిష్ఠంగా వుంది. బస్సు ఒకటికి కేవలం రెండు వందల రూపాయలే లాభం రావడం ఆ సంస్థ నిర్వహణపై విమర్శగా తీసుకోవచ్చు.

యన్. జి. వోలు, కార్మికులు పని నిలుపుదల చేయవలసిన స్థితికి రావటానికి ప్రభుత్వమే కారణం.

శ్రీ కె. శ్రీరామమూర్తి (కాంగ్రెస్) ప్రైవేటు ఆపరేటర్‌తో పోల్చినపుడు ఆర్. టి. సి. లాభాలు చాలా స్వల్పంగా వుండటం విచారకరం.

ఈ దశలో కోరంబెల్లు నాలుగో సారిగా మ్రోగింది. అధ్యక్షస్థానంలో వున్న శ్రీ పి. నారాయణరెడ్డి (స్వతంత్ర) ఇదిప్రభుత్వం కార్మికశాఖపట్ల ప్రదర్శిస్తున్న ఆసక్తికిది తార్కాణమన్నారు. చీఫ్ విప్ శ్రీ యం. వి. వి. సుబ్బరాజుగారు సభలోకి రాగానే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వోటింగ్ సమయంలో సభ్యులందరినికూడ గట్టుగలిగిన చీఫ్‌విప్ పువ్యాపాల సందర్భంలో శ్రద్ధ తీసుకొనేట్లు చూడవలసిందిగా అధ్యక్షుణ్ణి కోరారు.

శ్రీ కృష్ణ (కమ్యూనిస్టు): కార్మికశాఖ సమర్థవంతంగా పనిచేయడంలేదు. ఇది కేవలం ఒక ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ బోర్డు ఆఫీసు లాంటిది. తీసుకున్న నిర్ణయాలను అమలు పరచలేని దయనీయ స్థితిలో వున్న దీనివల్ల కార్మికవర్గానికి జరిగేమేలు సున్న.

కార్మికవర్గ ప్రయోజనాల రక్షణకై ఎప్పుడూ ప్రయత్నం చేయని శాఖసామర్థ్యం ఎలా తెలుసుకోడం? కురూపి ప్రతిప్రవోనో, కాదో ఎలా తెలియటం?

దేశంలో పుత్పత్తి, పుత్పాదకశక్తి, పెట్టుబడిదార్ల లాభాలు పెరుగుతున్నవి. ఈసంపద సృష్టించడానికి కారకులైనవారి శ్రమశక్తికి ప్రలోభం మాత్రం సరిగా దొరకని విషాద పరిస్థితి వుంది.

ఎన్నికలలో ఎవరు గెలుస్తారనేప్రశ్న, కాంగ్రెస్ సభ్యులు డా. చంపకరావు చేశారు. అదికాదు యిపుడున్న సమస్య.

ధరలు పెరుగుదల మూలంగా అసంతృప్తి జీవితాలు గడుపుతున్న దేశ ప్రజానీకం సహనానికి అంతవుంది. అది దాటితే కేరళ, బెంగాల్‌లోలాంటి ఘటనలు, పుద్యమాలు జరగకతప్పవు. మన రాష్ట్రంలో ఈనెల 28 న పెరిగిన ధరల దృష్ట్యా అదనపు కరువు భత్యం యివ్వాలని కోరుతూ జరిపే పని నిలుపుదల పుద్యమానికి యన్. జీ. వోలు, వుపాధ్యాయులతోపాటు కార్మికవర్గం పూర్తి తోడ్పాటు వుంటుంది.

అవసరానికి సరిపోయే కనీస వేతనం 1957 లో అంగీకరింపబడిన యింతవరకు ఒక రూపం యివ్వబడలేదు. పెరుగుతున్న జీవనవ్యయ సూచిక ననుసరించి బాన్ కమిషన్ నిపారసు చేసిన న్యూట్రయిలైజేషన్‌ను 90 శాతం మేరకైనా రాష్ట్రంలో అమలు జరపడంలేదు. ధరలు పెరిగి నప్పుడల్లా కార్మికవర్గం. పుద్యోగులు ఆందోళన చేయడం. ప్రభుత్వం ఏదో స్వల్పమొత్తం రిలీఫ్‌క్రింద అడ్‌హాక్‌గా యివ్వడంతప్ప ఒక శాస్త్రీయ, మానవతా వాదంతో కూడిన పద్ధతి అవలంబించడంలేదు.

దీనికి బాధ్యత వహించాల్సింది ప్రభుత్వమే. కేంద్ర కార్మికబోర్డు లెక్కల్నిబట్టి నిజవేతనాలు 1951 అంటే మొదటి ప్రణాళిక పూర్వపుదశకి - లోని 100 కి చేరుకొన్నదంటే మూడు ప్రణాళికల తర్వాత భూమి గుండ్రంగా వుందన్నట్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. ఈ పరిస్థితికి ప్రజల్ని నిందించి లాభం లేదు. ఆకలి, ఆగ్రహం కలిగిస్తుంది. ఈ సమస్యని సహృదయంతో అర్థం చేసుకోవాలిగాని జడిపించులు,లాఠీదెబ్బలు పరిష్కారంచేయవు. కార్మికుల సమ్మెసందర్భంలో పోలీసు యంత్రాంగమంతా యజమానులవైపు మోహరించి కార్మికులను లాఠీలతో కొడుతుంటే కార్మిక మంత్రిగారి సానుభూతి వచనాలు వారి కేమి ఊరట కలిగిస్తాయి?

ఇక కార్మిక చట్టాలు. ఆదర్శ యజమానిగా ఉండాల్సిన ప్రభుత్వమే అమలు జరపనప్పుడు బయటివారికేం హితోపదేశాలు చేయగలుగుతుంది? బోనస్ చట్టం ప్రభుత్వ సంస్థలకు కూడా వర్తిస్తుందని స్పష్టంచేయబడినప్పటికి ఆర్. టి. సి. కార్మికులకు బోనస్ యివ్వలేదు.

హరిశ్చంద్ర ప్రసాద్ అక్కమాంబా మిల్లులో కార్మిక చట్టాలను కాలరాస్తున్నా కార్మికశాఖ ఏ చర్యతీసికోని స్థితిలో వుంది. అలాగే భారీపరిశ్రమ యజమానులు ఒక ప్రతిపాదనను రెండు మార్లు అంగీకరించి మూడోమారు నిరాకరించిన అదేమని అడగలేదు. సుప్రీంకోర్టు జడ్జి ఒకరు అధ్యక్షులుగా వున్న వేజ్‌బోర్డు నిర్ణయాలను అమలు జరిపించే సత్తా ఈశాఖకు లోపించడం మూలాన కార్మికులు విధిలేక సమ్మెకు పూనుకోవలసి వస్తుంది. మావర్ల సిమెంటు ఫ్యాక్టరీ యజమాని రామకృష్ణచే బోనస్ యిప్పించలేకపోగాని యీ ప్రభుత్వం సిమెంటు ధర పెంచి పెట్టుబడిదార్లకి లాభాలు కట్టబెట్టకలదు.

ఈ ప్రభుత్వం పెట్టుబడిదారీ వర్గపు కార్యనిర్వాహక వర్గం. కార్మికులకు కొత్త యుగమని కబుర్లు చెప్పగలదు. కాని చట్టాలు అమలుపరచలేదు. అరవగలదు కాని కరవలేదు.

గుత్తపెట్టుబడుల విస్తరణగూర్చి మనపరీ కమిషన్ ఆసక్తిదాయకమైన విషయాలు బహిర్గతం చేసింది. స్వాతంత్ర్యం రాకముందు 28 కోట్లు కలిగిన టాటా ఈనాడు మూడు వందల కోట్లకి పూనారు. మిగతా పెట్టుబడిదారులు విపరీతమైన లాభాలు గడించారు. కళ్ళకి కొట్టొచ్చేట్లు కనబడే బ్లాక్ మనీ దానికి నిదర్శనం. ఈ పరిస్థితిని ప్రజలు సహించలేరు.

లేబర్ కమిషనరుకి తెలియకుండా సెక్రటేరియట్‌లో అప్లుడికేషన్‌కి రిపరెన్సులు వెళ్ళడం జరిగింది. తోటి శాఖయైన సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతోన్న గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లులో బోనస్ యిప్పించలేదు. చీరాల మిల్లులో ప్రగడ కోటయ్య పాత యంత్రాలుతెచ్చి ధనం దుర్వినియోగంచేస్తే అడిగేవారులేరు. ఆయనవెళ్ళి తిరుపతిలో డైరెక్టర్లబోర్డు సమావేశం ఏర్పాటుచేస్తాడు. ఎందుకని యీ అక్రమాలు అపలేకపోతున్నారు. కనీసవేతనం నిర్ణయం వుద్దేశ్య పూర్వకంగానే వాయిదా వేయబడుతోంది. బదేండ్ల క్రింద నిర్ణయింపబడిన కనీసవేతనం అమలులోకి వచ్చేటప్పటికి ధరలు పెరిగి అది నిష్ప్రయోజనమవుతున్నది. బీడీ కార్మికుల కనీస వేతనాలవిషయంలోలాగా కోర్టుతీర్పుల పల్ల అదనపు చిక్కులు ఏర్పరుతున్నాయి. రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలను ఆచరణలోనికి తేవాలిగాని సందర్భాల్లో కోర్టుల తీర్పులు తద్విరుద్ధంగావుండటం శోచనీయం.

జిల్లాకొక అధికారిని వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల అమలుకై ఏర్పరచినట్లు చెప్పారు. ఆవరణలో వున్నదాని కంటే తక్కువ కనీసవేతనంనిర్ణయించి ఆ పదాన్ని అపహాస్యం పాలు చేశారు.

కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ కమిటి రిపోర్టు పదిహేను రోజుల్లో ప్రకటిస్తామని వాగ్దానంచేసి ఏడాది గడిచినా యింతవరకు అది ప్రకటింపబడలేదు.

ఆంధ్రా పేపరుమిల్లు (రాజమండ్రి)తుంగభద్ర ఇండస్ట్రీస్ (కర్నూలు) మిల్లుల నిర్వహణలో పువ్యోగుల, కార్మికుల వేతనాల విషయంలో వివక్షత పాటింపబడుతోంది. ఒకే పరికి భిన్నమైనవేతనాల ప్రాంతీయదృష్టితో యిస్తున్నారు. దీనిని కనీసం ఆంధ్రులకి అన్యాయం జరుగుతుందనే దృష్టితోనైనాఅపటంఅవసరం, రాష్ట్రంలోనికేంద్రపరిశ్రమల్లో భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్. సింధరీక్ ఫర్టిలైజర్స్ లాంటివానిలో ఆంధ్రులకిసరియైన పువ్యోగ ప్రాతినిధ్యంవుండేట్లు చూడాలి.

రాష్ట్ర ప్రభుత్వానికి తెలియని ముడి సరుకుల దిగుమతి రహస్యాలు ప్యారీ కంపెనీవారికి తెలియటం విచిత్రం. పాలిస్తోంది ప్రభుత్వమా? ప్యారీ కంపెనీయా?

తుదకి, అన్ని పరిశ్రమల్లో రహస్య బ్యాలెట్ పద్ధతిన వెరిఫికేషన్ జరిపించాలని చెప్పారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (సం. సో)- అరుగుదల తక్కువ చూపి ఆర్. టి. సి. కి లాభంచూపేయతప్పనిసరిచేత కార్పొరేషనుకు లాభంరాలేదు. కర్నూలు జిల్లాలో బస్సుల జాతీయకరణను నిరోధిస్తున్న ప్రైవేట్‌పార్టీల పిటీషన్లు హైకోర్టు కొట్టేసినా ప్రభుత్వం ఆ జిల్లా రూట్లనింకా తీసుకోలేదు. మంత్రిగారు ఆలోచిస్తున్నానంటున్నారు. ఎప్పటికవుతుంది. కంట్రాక్టు కేరేజ్ వర్మిటను తెలంగాణాలో ఇచ్చి మిగతా ఆంధ్రప్రాంతాలలో ఇవ్వడంలేదు. ఇస్తే రాష్ట్రమంతా ఇవ్వండి.

సమయ సభ రేపటికి వాయిదా పడింది

ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక గ్రాంట్లు

విద్యా సంస్థలను, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పథకం

హైదరాబాద్, మార్చి 17

యస్. యస్. యల్. సి. హెచ్. యస్. యల్. సి. తరగతులలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు, అధికసంఖ్యలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన విద్యాసంస్థలకు, ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటులు బహుమతులుఇచ్చి ప్రోత్సహించదలచిందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎ. బలరాం రెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన విద్యార్థులలో, ప్రీయూనివర్సిటీ కోర్సులో ప్రవేశించేవారికి నెలకు 100 రూపాయలు, సాంకేతిక కళాశాలలో చేరేవారికి రు. 103 చొప్పున డిగ్రీ కోర్సులో చేరే వారికి 125 రూపాయల చొప్పున స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడతాయని మంత్రి చెప్పారు.

మొత్తమన్నీ కలిపి 100 స్కాలర్‌షిప్ లుంటాయని ఆయన చెప్పారు.

ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో యస్. యస్. యల్. సి విద్యార్థులకుగాను ఒక్కొక్క యూనివర్సిటీలో 16 స్కాలర్‌షిప్‌లు వుంటాయని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హెచ్. యస్. యల్. సి విద్యార్థులకు 20 స్కాలర్ షిప్‌లు కేటాయింపబడి వుంటాయని ఆయన చెప్పారు. అలాగే మూడు విశ్వవిద్యాలయాల్లో మెట్రిక్ విద్యార్థులకు ఒక్కొక్క విశ్వవిద్యాలయానికి 16 స్కాలర్ షిప్పుల చొప్పున కేటాయిస్తారు.

పరీక్షలో నూటికి నూరు పాళ్ళు విజయం సాధించిన విద్యార్థులుగల పాఠశాలలకు, భవనాలకు, సైన్సు పరికరాలకు గ్రాంట్లు మంజూరు చేయబడతాయనిమంత్రి చెప్పారు.

ఆ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకై అడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇవ్వబడతాయని తెల్పారు.

మొత్తం ఈ ప్రత్యేక గ్రాంట్ల కోసం రు. 2 లక్షల 92 వేల రూపాయలు కేటాయించామని అన్నారు.

సభ్యులడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ తమ తమ జిల్లాలోని ఉత్తమ పాఠశాలలకు జిల్లాపరిషత్తులు కప్పుల రూపంలోనూ, షీల్డుల రూపంలోను బహుమతుల నిస్తూనే వున్నాయని ఆయన చెప్పారు.

మోడుపల్లి హైస్కూలు హెడ్‌మాస్టర్ సస్పెన్షన్

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. కె. అదినారాయణరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖమ్మంజిల్లా మధిర తాలూకాలోని మోడుపల్లి హైస్కూలుకు కేర్‌సంస్థ ఇచ్చిన పాలపొడి తదితరాలు దుర్వినియోగం చేయబడ్డాయని పేరెంట్సు కమిటీ జిల్లా పరిషత్‌కు ఫిర్యాదు చేసినమాట వాస్తవమేనని,ఆ స్కూలు హెడ్‌మాస్టర్‌ను, అసిస్టెంటు హెడ్‌మాస్టర్‌ను, ప్యూనును సస్పెండు చేయటం జరిగిందని మంత్రి చెప్పారు. జిల్లా పోలీసు అధికారులు ఈ కేసు విషయమై దర్యాప్తు సాగిస్తున్నారని ఆయన చెప్పారు. ఎంత మొత్తం దుర్వినియోగం చేయబడిందో తెల్పే వివరాలు తమ వద్దలేవని మంత్రి చెప్పారు.

శ్రీ పి. సి. సేన్‌పు బెంగాల్ పార్లమెంటు సభ్యుల మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 17

పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు నేటి సాయంత్రం ఇక్కడ శ్రీ అరుణ్‌ఘోష్ గృహంలో సమావేశం జరిపి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌పట్ల తమ పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.

జంట నగరాలలో బియ్యం వర్తకుల బెదిరింపు

హైదరాబాదు, మార్చి 17

నేడు శాసనసభలో కార్మికశాఖ పద్దులపై చర్చ ప్రారంభింపడానికి ముందు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రేషన్‌షాప్ కీపర్స్ సంఘం అధ్యక్షుడు చేసిన ఎత్తికా ప్రకటనతో లాభాలు సంతృప్తికరంగా వుండేట్లు, రేట్లు నిర్ణయం చేయటానికి ప్రభుత్వం నిరాకరించినందున రాజధానిలోనిరేషన్ దుకాణాలన్నీ మూసివేస్తామన్న విషయాన్ని సభాదృష్టికి తెచ్చారు. ఆ ప్రకటనలోని యితర అంశాలవిషయం ఏమైనప్పటికీ, నగరంలోని షాపులు మూసివేసినందున 12 లక్షలమంది పౌరులు బియ్యందుకుకు గురికావలసి వస్తుందని, ఈ ఓటమిమై ప్రభుత్వం ఏమీ చేయనుందని అడిగాడు.

అప్పుడు సభలో కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి తప్ప మంత్రివర్గ సభ్యులెవరూ లేరు. శ్రీ గురుమూర్తి ఈ విషయం ఆహారశాఖా మంత్రికి అందచేయగలనన్నారు.

తర్వాత కొంత సేపటికి ఆహారశాఖా మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వచ్చి రేషన్ షాప్ కీపర్స్ యిబ్బందులను దృష్టిలో పెట్టుకొనిప్రభుత్వం క్వింటాల్‌కిఒకరూపాయి కమిషన్ హెచ్చించిందనీ, వారు చేసిన బెదిరింపులకు ప్రభుత్వం లొంగదనీ, పరిస్థితులు చేయిదాటిపోకుండా ప్రజలకు ఆహారధాన్యాల సరఫరా సాగేట్లు చూడటంలో ప్రభుత్వం తన శక్తినంతా కేంద్రీకరిస్తుందని అన్నారు.

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ప్రకటన

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎర్రం సత్యనారాయణగారొక ప్రకటనలో రేషన్ షాప్ కీపర్స్ సంఘంవారు చేసిన బెదిరింపులకు అదుర్రూ పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేషన్ దుకాణాలవారి యిబ్బందులను సానుభూతితో చూడటానికి ప్రభుత్వం సిద్ధంగా వుండగా యిది మరీ అసమంజసం. ఏ వ్యాపారి ప్రభుత్వంపై బెదిరింపులవల్ల ఏమీ సాధించలేదు.

పరిస్థితిని అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలంతో సర్వసన్నద్ధంగా వుందని. ఆహారమంత్రి తీసుకొన్న వైఖరిని ప్రశంసించారు.

బీడీ పరిశ్రమకు వేతన సంఘం

హైద్రాబాద్, మార్చి 17

బీడీ పరిశ్రమలోని కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయింపవలసినదిగా కోరుతూ వరంగల్లులో బీడీకార్మిక సంఘాధ్యక్షుడు చేసిన నిరసనప్రతాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తూ, అలాగే నిజామాబాద్‌లో ఇదే సమస్యపై కార్మికులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వ దృష్టికి తెస్తూ, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యన్. మోహనరావు, కాంగ్రెసు సభ్యులు శ్రీ జి. రాజారాం సంయుక్తంగా తెచ్చిన తీర్మానంపై కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిగారొక ప్రకటనచేస్తూ నిజామాబాద్‌కి ఈ సమస్యపై వెంటనే చీఫ్ యిన్‌స్పెక్టర్‌ని సంప్రతింపులు జరపవలసిందిగా పంపామని ముందు కొన్ని ప్రతిపాదనలు సంగీకరించిన యజమానులు తరువాత నిరాకరించారని, కార్మికులకు న్యాయం జరిగేట్లు శాఖ చేతనైనదిచేయగలదని అన్నారు.

అంతకుముందు శ్రీ మోహనరావు మాట్లాడుతూ, బీడీ కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలకు సంబంధించిన జీ. వో. హైకోర్టు తీర్పు మూలంగా రద్దు అవటంవల్ల ఆ పరిశ్రమలోని రెండు లక్షలమంది కార్మికుల కన్యాయం జరుగుతోందని అందువల్ల వెంటనే ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ వహించాలనీ కోరారు.

శ్రీ జి. రాజారాం: యజమానులు ప్రభుత్వ నిర్ణయాలను తారుమారుచేయడంలేదని, ముగ్గురు ముఖ్యమంత్రులు, ముగ్గురు కార్మిక మంత్రులు మారినా బీడీ కార్మికుల వేతనాల విషయం యింతవరకు నిర్ణయింపబడక పోవడం విచారం. ప్రశాంతంగా సమ్మె చేస్తున్నవారిపై పోలీసు దుర్దుతుతో యజమానులు హింసాచారాలకు దిగుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు.

శాసనసభలో కోరంకొరత

హైద్రాబాద్, మార్చి 17

కనీసం 11 గంటల వేళప్పుడైనా శాసనసభలో 'కోరం' వుండేటట్లు చూడవలసిందిగా చీఫ్‌విప్‌ను హెచ్చరిస్తూ స్పీకరు అటువంటి పరిస్థితి ఏర్పడడం సభకే అప్రతిష్ఠ అన్నారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ కనపర్తి నాగయ్య కార్మిక పద్దులపై చర్చను ప్రారంభించిన కొద్దిసేపటిలోనే శాసనసభలో కోరం లేదని గుర్తించబడింది.

మొన్నటిరోజున (15 న) సభలో 'కోరం లేక రెండుమార్లు హెచ్చరిక బెల్లు ఇచ్చినాక కూడా మూడుమార్లు కోరంలేదని గుర్తించి ఒక అరగంట ముందుగనే శాసనసభను వాయిదా వేయవలసి వచ్చింది.

దూకుడుగా లారీని తోలిన డ్రైవరుకు జరిమానా

విజయవాడ, మార్చి 18

ఈ నెల 7 వ తేదీన విజయవాడ విజయవాడ సమీపంలో ఏలూరు రోడ్డుపై లారీని వేగంగా నడిపి,శ్రీ ఎ. చంద్రశేఖర్‌శర్మ అనే 11 సంవత్సరాల బాలుని తీవ్రంగా గాయపర్చినందుకు, లారీ డ్రైవరు తుమ్మల వెంకటేశ్వరావుపై మేజిస్ట్రేట్ కోర్టులో నిన్న రు. 150 జరిమానా విధించారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ గజేంద్ర బొంబాయి విశ్వ విద్యాలయ గౌరవ పదవిని స్వీకరిస్తారు.

మధ్యప్రదేశ్ శాసనసభలో గలాటా

జనసంఘ సభ్యుని బహిష్కరణ

భోపాల్, మార్చి 16

మధ్యప్రదేశ్ శాసనసభ సమావేశం నేడు ప్రతిపక్షసభ్యులకు కాంగ్రెస్ సభ్యులకు మధ్య, సభ్యులకు రక్షక భటులకు మధ్య త్రోపులాటలలోను, కేకలతోను, పెద్ద గందరగోళంతో ముగిసింది.

సభ్యులను స్పీకరుకాని, రక్షక భటులు కాని అదుపులో పెట్టలేక పోయారు. ముఖ్యమంత్రి రక్షక భటుల సహాయంతో శాసనసభ భవనం నుండి బయటకు వెళ్ళవలసి వచ్చింది.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత సభలో ఈ గలాటా జరిగింది.

హయ్యర్ సెకండరీ పరీక్షలను తిరిగి నిర్వహించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసనగా గ్వాలియర్‌లో విద్యార్థులు నిన్న జరిగిన ప్రదర్శనపై పోలీసులు దాష్టవాయువు ప్రయోగించటంపై మూడు వాయిదా తీర్మానాలకు నోటీసులు యివ్వటం జరిగింది. వాటిని చర్చకు తీసుకోవాలా వద్దా అన్న విషయాన్ని సభలో చర్చిస్తుండగా ఈ గలాటా ప్రారంభమయింది.

ప్రతిపక్ష సభ్యులు ఈ వాయిదా తీర్మానాలను చర్చకు తీసుకోవాలని పట్టుబట్టారు. ఆ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులకు, ప్రతి